


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :92 సోమవారం 23 ఫిబ్రవరి 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



## ఇరాన్‌లో కదంతొక్కిన విద్యార్థులు..

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా

# భారీ నిరసన

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇరాన్‌లో ఆందోళనలు ఇంకా చల్లారడం లేదు. ఇప్పటికీ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఇరాన్‌లో వివిధ యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. ప్రభుత్వాధినేత ఖమేనీకి, అతడి పాలనకు వ్యతిరేకంగా శనివారం నినదించారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్, మషాద్ పట్టణాల్లో విద్యార్థులు, యువత వీధుల్లోకి చేరి నిరసనలు చేపట్టారు. సుప్రీం లీడర్ ఖమేనీని అంతం చేయాలని, అతడి పాలన నుంచి తమకు స్వేచ్ఛ కావాలని, అలాగే ఈ విషయంలో అమెరికా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక షరీఫ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీకి చెందిన విద్యార్థులు ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు, భద్రతా బలగాలపైకి దూసుకెళ్లారు. వారికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఈ ఉద్యమానికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇరాన్‌లో జరుగుతున్న ఆందోళనల్లో వేల మంది మరణించారని అమెరికా సహా అంతర్జాతీయ హక్కుల సంఘాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. కానీ, వీటికి ఆధారాలు చూపాలని ఇరాన్ డిమాండ్ చేసింది. అయితే, ఆందోళనల్లో పాల్గొన్న వేలాదిమందిని ఖమేనీ ప్రభుత్వం చంపిందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా దాడులకు సిద్ధమవుతోంది.

## అంతర్జాతీయ ఈవెంట్లో

# డర్టీ పాలిటిక్సా..



ఏఐ సదస్సులో నిరసనపై కాంగ్రెస్‌పై మోదీ ఫైర్

ప్రజా వీక్షణం


అంతర్జాతీయ ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ నేతలు షర్ట్స్ విప్పి నిరసన చేయడాన్ని ప్రధాని మోదీ తప్పుబట్టారు. కాంగ్రెస్ తన డర్టీ పాలిటిక్స్ కోసం అంతర్జాతీయ వేదికను వాడుకుందని మండిపడ్డారు. ఆదివారం మీరట్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. "ఇండియాలో జరిగిన గ్లోబల్ ఈవెంట్‌ను కాంగ్రెస్ పార్టీ తన డర్టీ, నగ్న రాజకీయాలకు వేదికగా మార్చుకుంది. విదేశీ అతిథుల ముందు కాంగ్రెస్ నేతలు నగ్నంగా నడుచుకుంటూ వెళ్లారు. కానీ, దేశం మొత్తానికి మీరు (కాంగ్రెస్ పార్టీ) నగ్నంగానే ఉందని తెలుసు. అలాంటిది ప్రత్యేకంగా మీరు షర్ట్స్ తీయడం ఎందుకు..? దేశాన్ని అప్రతిష్ట పాలుం చేయడంలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. సదస్సులో తప్పు చేసిన యూత్ కాంగ్రెస్ నేతలను తప్పుబట్టాల్సిన కాంగ్రెస్ పార్టీ వారిని పొగుడుతోంది. దీనికి సిగ్గుపడాల్సింది పోయి నేతలు వారిని ప్రశంసిస్తున్నారు. చివరకు కాంగ్రెస్ మిత్ర పక్షాలు కూడా వారిని తప్పుబడుతున్నాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలైన టీఎంసీ, డీఎంకే, బీఎస్పీ, ఎన్‌సీపీ వంటి పార్టీలు ఈ నిరసనల్లో పాల్గొనలేదు. కానీ, కాంగ్రెస్ ఒక్క పార్టీ మాత్రమే దేశాన్ని నాశనం చేస్తోంది. మీరు ప్రధాని పదవిలో కూర్చోవాలంటే ముందుగా దేశ ప్రజల విశ్వాసాన్ని పొందండి. ఏఐ సదస్సు బీజేపీ నిర్వహించిన సదస్సు కాదు. అందుకే అక్కడ బీజేపీ నేతలెవరూ లేరు. ఇది ఇండియా నిర్వహించిన సదస్సు. కాంగ్రెస్ విధానాన్ని దేశం మొత్తం ఖండిస్తోంది. గతంలో నన్ను, నా తల్లిని అవమానించారు. ఇప్పుడు ప్రపంచం ముందు దేశం పరువు తీశారు" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన ఏఐ సదస్సులోని భారత్ మండపం, హాల్ నెం.5లో యూత్ కాంగ్రెస్ నేతలు షర్ట్స్ తీసేసి, అర్ధనగ్నంగా నిరసన చేపట్టారు. ఇండియా-యూఎస్ డీల్‌కు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, అరెస్టు చేశారు. ఈ ఘటనపై దేశంలోని అన్ని వర్గాల నుంచి కాంగ్రెస్‌పై వ్యతిరేకత వ్యక్తమైంది.

# 7వ ఫిల్మ్‌ఫేర్ అవార్డు

# సొంతం చేసుకున్న అల్లు అర్జున్

## చిరంజీవి రికార్డ్‌ని సమం చేశాడుగా..!

హైదరాబాద్:ప్రజా వీక్షణం



పుష్ప 2 చిత్రం తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రేంజ్ నిజంగా నెక్స్ట్ లెవల్‌కు చేరిందనే చెప్పాలి. ఈ సినిమా సృష్టించిన సంచలనం గురించి ఎంత చెప్పినా తక్కువే. మాస్, యాక్షన్, ఎమోషన్ ప్రతి అంశంలోనూ తన పీక్ పెర్ఫార్మెన్స్ చూపించిన అల్లు అర్జున్, బాక్సాఫీస్ వద్ద రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డులు నెలకొల్పారు. ఈ చిత్రంలో పుష్పరాజ్ పాత్రకు గాను అల్లు అర్జున్ తాజాగా మరోసారి ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకున్నారు. బెస్ట్ యాక్టర్‌గా ఈ గౌరవం అందుకోవడం ద్వారా ఆయన కెరీర్‌లో మొత్తం 7 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు పూర్తయ్యాయి. యంగ్ హీరోల్లో ఇన్ని ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్న నటుడిగా బన్నీ టాప్‌లో నిలవడం విశేషం. ఇక ఫిల్మ్‌ఫేర్ అవార్డుల సంఖ్యలో మెగాస్టార్ చిరంజీవికి అల్లు అర్జున్ సమానమయ్యాడు. చిరంజీవి తన కెరీర్‌లో 7 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకోగా, ఇప్పుడు 'పుష్ప 2'తో వచ్చిన ఈ అవార్డుతో బన్నీ కూడా అదే స్థాయికి చేరుకున్నారు. తక్కువ సినిమాలతో ఈ ఫీట్ సాధించడం విశేషమని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి లైఫ్ టైమ్ అచీవ్ మెంట్, స్పెషల్ లెజెండ్ అవార్డుతో కలుపుకొని 9 ఫిలిం ఫేర్ అవార్డులు ఉన్న హీరోగా నిలిచారు. కాగా, గతంలో 'పరుగు', 'వేదం', 'రేసు గుర్రం' (క్రిటిక్స్), 'రుద్రమదేవి' (బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్), 'సరైనోడు', 'పుష్ప: ది రైజ్' సినిమాలకు గాను ఫిలిం ఫేర్స్ అందుకున్నారు అల్లు అర్జున్. సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం అల్లు అర్జున్ తమిళ దర్శకుడు అట్లీతో భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా, 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని సమాచారం. మొత్తంగా 'పుష్ప 2'తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అల్లు అర్జున్, అవార్డుల పరంగా కూడా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు.

# నేడు 'దేవాదుల'ను సందర్శించనున్న సీఎం

హైదరాబాద్:ప్రజా వీక్షణం




ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదివారం దేవాదుల ప్రాజెక్ట్‌ను సందర్శించ నున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 2.15 గంటలకు మహబూబాబాద్ మండలం రెడ్యాలకు చేరుకుంటారు. కాంగ్రెస్ నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టీవీ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్‌రెడ్డి సోదరుల తండ్రి రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు సీఎం రెడ్యాల గ్రామానికి వెళ్ళనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రెడ్యాల నుంచి బయలుదేరి 3.30కు దేవాదుల ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్ట్‌ను పరిశీలించి అనంతరం ఇంజినీర్లతో సమీక్ష నిర్వహిస్తారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

# మరోసారి శరద్ పవార్‌కు అస్వస్థత

హైదరాబాద్:ప్రజా వీక్షణం

ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శరద్ పవార్ దగ్గు, త్రోట్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ పూణేలోని రూబి హాల్ క్లినిక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు ఆయన కూతురు, బారామతి ఎంపి సుప్రియో సూలే తెలిపారు. పరిస్థితి విషమించడంతోనే తరువాతి వైద్య పరిశీలన, సంరక్షణ కోసం ఆయన్ను ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. వారం రోజుల క్రితం కూడా శరద్ ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందారు. శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది, దగ్గు ఎక్కువ అవ్వడంతో ఆస్పత్రిలో చేరగా ఆయనకు చెస్ట్ ఇన్ఫెక్షన్ ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. చికిత్స అనంతరం గత శనివారం డిశ్చార్జ్ అయ్యారు. డిశ్చార్జ్ తరవాత పవార్ రెండు మూడు రోజుల్లో తిరిగి ప్రజల ముందుకు వస్తారని ప్రకటించారు. తన ఆరోగ్యం గురించి ప్రార్థించినందుకు శరద్ పవార్ సోషల్ మీడియా ద్వారా కతజ్ఞతలు తెలిపారు. అయితే ఇప్పుడు తిరిగి ఆయన అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడంతో కుటుంబ సభ్యులు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు.





# సుంకాలు 10నుంచి 15శాతానికి పెంపు

హైదరాబాద్:ప్రజా వీక్షణం

అమెరికా అధ్యక్షుని ఎర్రితనానికి హద్దులు శృతిమించాయి. ప్రపంచ దేశాలపై విధించిన 10శాతం సుంకాలను 15శాతానికి పెంచు తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించారు. అదనపు సుంకాలను రద్దు చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అంతేకాదు వివిధ న్యాయ, చట్టబద్ధమైన మార్గాల్లో మరిన్ని సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు. ట్రంప్ అడ్డగోలు అదనపు సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు శుక్రవారం రద్దు చేయడంతో.. అంతకుముందటి పాత సుంకాలు తిరిగి అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్.. వెంటనే పాత యాంటీ డంపింగ్, కౌంటర్ వెయిలింగ్, జాతీయ భద్రత సుంకాలను 10శాతానికి పెంచారు. మరునాడే దీనిని 15శాతానికి పెంచుతున్నట్టు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు.

# వరల్డ్‌కప్‌లో బిగ్ అప్‌సెట్

## నాకౌట్‌లో టీమిండియాకు షాకిచ్చిన సఫారీలు..!

హైదరాబాద్:ప్రజా వీక్షణం



పొట్టి ప్రపంచకప్‌లో అజేయంగా దూసుకెళ్తున్న భారత జట్టుకు దక్షిణాఫ్రికా షాకిచ్చింది. ఏకపక్ష పోరులో టీమిండియాను ఒత్తిడిలో పడేసి.. 76 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇరుజట్లు ఇన్నింగ్స్ ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డాయి. కానీ, డేవిడ్ మిల్లర్(63), డెవాల్డ్ బ్రెవిస్(45)ల మెరుపులతో కోలుకున్న ప్రొటీస్ మ్యాచ్‌ను తమ చేతుల్లోకి తీసుకుంది.. ఆపై పేసర్ల విజృంభణతో అజేయ భారత్‌కు ఓటమిని రుచి చూపించింది. భారీ ఛేదనలో టాపార్డర్ కుప్పకూలగా.. ఆపద్బాంధవుడు సూర్యకుమార్ యాదవ్(18) సైతం తేలిపోయాడు. శివం దూబే(43) ఒంటరిపోరాటం చేసినా అది సరిపోలేదు. ఐసీసీ ఈవెంట్లలో ఒత్తిడికి లోనయ్యే దక్షిణాఫ్రికా పొట్టి ప్రపంచకప్‌లో మాత్రం చెలరేగిపోతోంది. గ్రూప్ డీ నుంచి టాపర్‌గా సూపర్ 8కు దూసుకొచ్చిన సఫారీ టీమ్.. తొలి మ్యాచ్‌లో ఫేవరెట్ భారత్‌ను ఓడించింది. 188 పరుగుల ఛేదనలో టీమిండియాను కార్బిన్ బాష్(2-12), మార్కో యాన్సెన్(4-22)లు దెబ్బకొట్టారు. తొలి ఓవర్లోనే ఓపెనర్ ఇషాన్ కిషన్(0)ను ఎడెన్ మర్క్‌రమ్ ఔట్ చేయగా.. యాన్సెన్ తొలి బంతి ఎడ్జ్ తీసుకోగా తిలక్ వర్మ(1) వికెట్ కీపర్ డికాక్ చేతికి చిక్కాడు.

ప్రజావీక్షణం దినపత్రిక

# కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

## కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ శ్రేణుల దాడి వాళ్ల అరాచకాలకు నిదర్శనం..

## రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**కరీంనగర్ ప్రజా వీక్షణం**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి కాంగ్రెస్ శ్రేణుల అరాచకానికి నిదర్శనమని, కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్ల ప్రవర్తిస్తున్నారని , రాష్ట్రవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తల దాడులు దౌర్జన్యాలు , అరాచకాలు సర్వసాధారణమైపోయాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి అన్నారు. కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను అక్రమంగా అరెస్టు చేయడాన్నీ ఖండిస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పాలనలో లా అండ్ ఆర్డర్ అదుపుతప్పిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖ అట్టి పెట్టుకొని శాంతి భద్రతలను పరిరక్షించలేని దారుణ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.శాంతి భద్రతలను పరిరక్షించలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను అక్రమంగా అరెస్టు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల రౌడీయిజం రాష్ట్రంలో పెరిగిపోయిందన్నారు. నిత్యం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల అరాచకాలు , దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాడులు దౌర్జన్యాల సంస్కృతులను పెంచి ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్





నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుగ్గిలపు రమేష్,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నరసింహ రాజుకార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బండ రమణ రెడ్డిసోమిడీ వేణు ప్రసాద్,బండారి వేణు,సొగాల కొమురయ్య,నాంపల్లి శ్రీనివాస్ తాటి ప్రభావతిఎన్నం ప్రకాష్ .కోడూరి చంద్ర బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ,లోకేష్ నాయకులు వుగెలే సుధాకర్,దాసరి రమణ రెడ్డి తణుకు సాయి ,కుంట తిరుపతిజాడి బల్ రెడ్డి,అడిచేర్ల రాజుఉప్పర్పెల్లి శ్రీను, లడ్డూ ముందాడ తదితరులు పాల్గొన్నారు

# అధునాతన లాపరోస్కోపిక్, రోబోటిక్స్ సర్జరీలో ఫెలోషిప్‌లు అందుకున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్

**కరీంనగర్ ప్రజా వీక్షణం**

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఎండోసర్జన్స్, ఎండోస్కోపిక్ అండ్ లాపరోస్కోపిక్ సర్జన్స్ ఆఫ్ ఏషియా ఆధ్వర్యంలో ఇటివల ముంబైలోని ది వెస్టిన్ ముంబై పోవై లేక్ లో 23వ గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఎండో సర్జన్లు, లాపరోస్కోపిక్ సర్జన్ల అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో కరీంనగర్ శ్రీసాయి లైఫ్‌లైన్ హాస్పిటల్ చైర్మన్, రాష్ట్రంలోనే ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ సిహెచ్ ప్రదీప్ కుమార్ రోబోటిక్స్‌లో అధునాతన లాపరోస్కోపిక్ సర్జరీ, ఫాల్స్ రోబోటిక్స్ సర్జరీలో ఫెలోషిప్‌లు సాధించారు. ఈ రెండు ఫెలోషిప్‌లను ఈ సదస్సులో పాల్గొన్న అంతర్జాతీయ లాపరోస్కోపిక్ సర్జన్స్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు.




# స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఎంపీని ఆహ్వానించిన ఆలయ అసిస్టెంట్ కమిషనర్

**గంపలగూడెం, ప్రజా వీక్షణం**


ఎన్టీఆర్ జిల్లా ,గంపలగూడెం మండలం ,నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవా లు 2 8-2--2026 తేదీ నుండి5-3-2026 వరకు జరుగు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ వారిని ఆదివారము నాడు ఆహ్వానించడం జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు టి గోపాలచార్యులు, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, పామర్తి కొండలరావు, వనమా చిన్న అనంతరామయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# స్వామివారి బ్రహ్మోత్సవాలకు జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలని ఆహ్వానించిన గ్రామ పెద్దలు

**గంపలగూడెం, ప్రజా వీక్షణం**


ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, , నెమలి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాల స్వామివారి దేవాలయము నందు28-2-2026 తేదీ నుండి5 -3-2026 జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా , కళ్యాణాన్ని తిలకించవలసిందిగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు గద్దె అనురాధ ను నెమలి ఆలయ అర్చకులు టి గోపాలచార్యులు, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, పామర్తి కొండలరావు, వనమా చినబాబు, సిబ్బంది వెంకటాద్రి తదితరులు ఆహ్వానించారు.



# నందిగామ మల్లన్న జాతరలో పాల్గొన్న బి గడిల శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరు/ ప్రజా వీక్షణం :**

పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ బ్రహ్మరాంబిక మల్లికార్జున స్వామివారి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్ చెరు మాజీ జెడ్పీటీసి గడీల శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్ యాదవ్,నందిగామ మాజీ ఉపసర్పంచ్ పల్లె శ్రీశైలం,ఇస్నాపూర్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మోట కృష్ణ ,బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్ ,ఇస్నాపూర్ మాజీ వార్డు సభ్యులు గోవర్ధన్ రెడ్డి,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అందజేసిన పోలీసులు

**పెద్దపల్లి ప్రజా వీక్షణం ప్రతినిధి**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కాల్వశ్రీరాంపూర్ పోలీసుల చొరవతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితునికి అందజేశారు.కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంధీల గ్రామానికి చెందిన ధబేటా శ్రీకాంత్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు కేంద్ర ప్రభుత్వ మొబైల్ గుర్తింపు వ్యవస్థ (సీఈఐఆర్) పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ను గుర్తించారు. అనంతరం ఈరోజు బాధితునికి ఫోన్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ఎవరైనా తమ సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా వెంటనే సంబంధిత వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విధానంతో పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్లు, అనుమానాస్పద వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు.




# జిల్లా జోనల్ కో ఆర్డినేటర్ గా కృష్ణ

**కరీంనగర్ లీగల్ ప్రజా వీక్షణం**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన స్టేట్ జోనల్ కోఆర్డినేటర్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా వద్లూరు కృష్ణ నియమిస్తూ జాతీయ ఆర్ జి పి ఆర్ ఎస్ చైర్ పర్సన్ సునీల్ పవర్ ఉత్తర్వులు ఆదివారం జారీ చేశారు. కృష్ణ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉన్నారు. తన నియామనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకర్ , తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన చైర్మన్ సిద్దేశ్వ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జోనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన కృష్ణ కు జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్, భుక్య రజనీస్, నర్సింహ రెడ్డి, న్యాయ వాదులు సి హెచ్ శ్రీనివాస్, ముని వేణు గోపాల్, బి వేణు, కొత్తకోండ పరశురామ్, కిరణ్ అభినందనలు తెలిపారు.

# నూతన కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్ / ప్రజా వీక్షణం**

అమీన్పూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రైడ్ పార్క్ కాలనీ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సంస్కరణలలో భాగంగా ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం కావడం జరిగిందని తెలిపారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు కేటాయించాలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన జనాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, ఉపేందర్ రెడ్డి, గోపాల్, తలారి రాములు, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.






# శిథిలావస్థకు చేరిన మున్సిపల్ భవనం..

## ప్రత్యామ్నాయ చర్యలు

ప్రజా వీక్షణం న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 22.

నిర్మల్ మున్సిపల్ కార్యాలయం వెనక భాగంలో గల భవనాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, కమీషనర్ జగదీశ్వర్ గౌడ్, డి ఈ హరిభువన్ తో కలిసి పరిశీలించారు. ఈ భవనం 15 సంవత్సరాల క్రితం నిర్మించబడింది కానీ ఇప్పటివరకు ఉపయోగంలోకి రాలేదు.ప్రస్తుత మున్సిపల్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో కార్యాలయాన్ని నూతన భవనానికి తరలించాలని నిర్ణయించుకున్నారు. నూతన భవనంలో అవసరమైన మరమ్మతులపై, మార్పులపై సమీక్షించారు. వీరి వెంట కౌన్సిలర్ గోపు గోపి తదితరులు ఉన్నారు.



# సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం తిరిగి ప్రారంభం

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రజా వీక్షణం న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 22.



కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుంచి యథావిధిగా తిరిగి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.మున్సిపల్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులు సమర్పించదలిచిన వారు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై నేరుగా అధికారులకు తమ దరఖాస్తులను అందజేయవచ్చని పేర్కొన్నారు. జిల్లావాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హౌస్ అరెస్ట్

## కామారెడ్డి ఎమ్మెల్యే పై దాడి,బాన్సువాడ వివాదాన్ని ఖండించిన పాయల్ శంకర్

ప్రజా వీక్షణం న్యూస్ ఆదిలాబాద్ :

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు పై దాడిని మరియు బాన్సువాడలో జరిగిన వివాదాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఖండించారు.శనివారం ఆయనను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.పోలీసు అనుమతితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు చేరుకున్న ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎమ్మెల్యే పై దాడి చేసిన వారిపై అలాగే బాన్సువాడలో వివాదానికి కారణమైన వారిపై చిన్న చిన్న కేసులు పెట్టారని,బాన్సువాడలో లాఠీచార్జి చేయడమే కాకుండా అమాయకులపై కేసులు పెట్టారని రని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని,డిజిపిని దాడి జరగడానికి,వివాదం చెలరేగడానికి అసలు కుట్ర దారులు ఎవరో నిష్పక్షపాతంగా విచారణ జరిపి అసలు దోషులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఘటనా స్థలం వీక్షించడానికి,బాధితులను పరామర్శించడానికి వెళుతున్న మమ్ములను పోలీసులు హౌస్ అరెస్టు చేయడాన్ని వ్యతిరేకించారు.హిందువులు అందరికీ మంచి జరగాలని కోరుకుంటారని,శాంతికాముకులని అమాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని రాబోయే కాలంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.



# నూతన రామాలయం ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజా వీక్షణం న్యూస్ రామచంద్రాపురం

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శివపంచాయతం రామాలయం ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణాలకు ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ నగేష్ శ్రీకాంత్ ఉపేందర్ కృష్ణ రాములు గోపాల్ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామస్తులు



# నేడు యథావిధిగా ప్రజావాణి

## : ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించనున్నట్లు ఆదివారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సిసి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజా

ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల బస్సాపూర్ లో ఆదివారం సర్పంచ్ పోలపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఉపాధి హామీ పథకం సిసి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము మండలంలోని అన్ని గ్రామాలకు సిసి రోడ్లు డ్రైనేజీలు మౌలిక వసతుల అభివృద్ధి కోసం పనులు మంజూరు చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పసుపు బాలాజీ స్వామిని సందర్శించిన ఈరవత్రి, మానాల

ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి బాల్కొండ


వేల్పూర్ మండలం, కుకునూరు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానములో ఆదివారం శ్రీ పసుపు బాలాజీ స్వామి వారి 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు జరిగాయి. ఈ బ్రహ్మోత్సవాలలో స్వామివారిని ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. శ్రీ పసుపు బాలాజీ స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈరవత్రి, మానాల

ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలువురు ఆత్మీయ కుటుంబ సభ్యుల వివాహాలకు ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లాకు మరిన్ని పతకాలు

ప్రజా వీక్షణం న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 22.

రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లాకు ఆదివారం మరిన్ని పతకాలు లభించాయి. రిథమిక్ యోగ అండర్ 14 సబ్ జూనియర్ బాలుర విభాగంలో మాగం చరణ్ కు వెండి పతకం లభించింది. అండర్– 25 విభాగంలో దిలీప్ కు బంగారు పతకం లభించింది.



# జిన్నారం శ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారంఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



ప్రజా వీక్షణం న్యూస్ రామచంద్రాపురం

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 200లపైగా దేవాలయాలు నిర్మించినామని గుర్తు చేశారు జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయానికి గతంలోనే 16 లక్షల రూపాయల విరాళం అందచేసినట్లు తెలిపారు శివ భక్తుల విజ్ఞప్తి మేరకు ఆలయం పరిధిలో సన్నిధానం నిర్మిస్తామని హామీ ఇచ్చారు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు బాల్ రెడ్డి వెంకటేష్ గౌడ్ కౌన్సిలర్లు ఆలయ కమిటీ సభ్యులు నాయకులు గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు

# నూతన కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



ప్రజా వీక్షణం న్యూస్ రామచంద్రాపురం

అమీన్పూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఫ్రైడ్ పార్క్ కాలనీ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు పరిపాలన సంస్కరణలలో భాగంగా ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం అయిందని అన్నారు కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు కేటాయించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన జలాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాజీ కౌన్సిలర్లు కృష్ణ ఉపేందర్ రెడ్డి గోపాల్ తలారి రాములు అసోసియేషన్ ప్రతినిధులు కాలనీవాసులు పాల్గొన్నారు



# కరీంనగర్ మేయర్ శ్రీనివాస్ కు సన్మానం

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్లో ఆదివారం మేయర్ గా కొలగాని శ్రీనివాస్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, నగర బిజెపి అధ్యక్షులు కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# బొగ్గు లారీల వేగానికి కళ్లెం వేయరా?

భూపాల్ పల్లి మరియు మల్హార్ రావు మండలం తాడి చర్ల బొగ్గు గనుల నుండి ఉప్పల్ మరియు జమ్మికుంట రైల్వే స్టేషన్ లకు వెళ్ళే బొగ్గు లారీలు కాటారం భూపాల్ పల్లి పరకాల ద్వారా రైల్ నిలయం అయిన ఉప్పల్ వరంగల్ కి వెళుతాయి అలాగే మణుగూరు, భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రధాన రహదారి పై బొగ్గులారీలు వస్తున్నాయంటే ప్రజలు హడలిపోతున్నారు. ఈ రెండు మార్గాలలో లారీల దూకుడు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందో అనే ఆందోళన చెందుతున్నారు. ప్రధానం గా మణుగూరులో అంతర్గతంగా బొగ్గును సరఫరా చేసే లారీల దూకుడుకు తోడు మణుగూరు ఓసీ, ఓసీ–2 నుంచి బొగ్గును బీటీపీఎస్కు బొగ్గు తరలించే టిప్పర్ల అతి వేగం భూపాల్ పల్లి లో కూడామిగతా వాహనదారులకు ప్రాణ సంకటంగా మారుతోంది.బొగ్గు టిప్పర్లతో ప్రాణహాని ఉండడమే కాక పర్యావరణం దెబ్బతింటోందనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మణుగూరు నుండి ఏటూరునాగారం ప్రధాన రహదారి భూపాల్ పల్లి నుండి పరకాల అంటేనే వాహన దారులు , కార్మిక, కార్మికేతర ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు జంకుతున్నాయి. ఓ వైపు గుంతలు.. మరోవైపు వాహనాల రద్దీ. దీనికి తోడు బొగ్గు తరలించే టిప్పర్ల లారీ అతివేగం, డ్రైవర్ల ఇష్టారాజ్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యు వాత పడుతున్నారురోడ్లపై యమపాశాలు నిలుస్తున్న బొగ్గు లారీలపై ప్రజలు ఆగ్రహం గా వున్నారు రహదారిపై టిప్పర్ల ప్రళయం సృష్టిస్తున్నాయిమణుగూరు నుంచి బీటీపీఎస్కు వెళ్లే లారీలు ట్రిప్పుల లెక్కన నడుస్తుండటం తో ఈ లారీలను నడిపే డ్రైవర్లు వేగానికి అడ్డూఅదుపు




లేకుండాపోతోంది. మరో వైపు మణుగూరు నుండి బీటీపీఎస్ వెళ్లే ప్రధాన రహదారి భూపాల్ పల్లి నుండి ఉప్పల్ రహదారి నిత్యం ప్రమాదాలకు నెలవుగా మారింది. బొగ్గు లారీల ద్వారా కింద పడే బొగ్గు పెళ్లలు నుజ్జుగా మారి విపరీతమైన దుమ్ము ధూళికీ తోడు లారీల వెనక ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు వెనక కార్లు వేరే వాహనాలు వెళ్లిన వారి మీద పెళ్లలు అద్దాలు పగలడంనిండా బొగ్గు చూర పడడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. లారీలపై టార్పాలిన్లు కట్టడం లేదు. పైగా బొగ్గును కూడా లారీ బాడీకి సమాంతరంగా కాకుండా హెచ్చుగా పోయడం వల్ల మూలమలుపుల్లో బొగ్గు పెల్లలు రహదారిపై పడడంతో తరచూ ప్రమాదాలు జరుగున్నాయని తెలుస్తుంది . మణుగూరు, బిటిపిఎస్ ఈ మార్గంలో రెండు నిమిషాలకో టిప్పర్ చొప్పున బొగ్గు తీసుకుని పరుగులు తీస్తుంటాయి. సీరియల్ పోతుందని.. రోజుకు ఒక్కో టిప్పర్ నాలుగు నుంచి ఐదు ట్రిప్పులు వేయాల్సి రావడం, గంటలోపు గమ్యాన్ని చేరుకోవాలనే ఆతృతతో డ్రైవర్లు వేగంగా నడుపుతుండడంతో ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ మార్గంలో బొగ్గు టిప్పర్లు ఢీకొని అనేక మంది మృతి చెందగా,మరికొందరు తీవ్రగాయాలతో మంచానికే పరిమితమయ్యారు.బొగ్గు తరలించే సమయాన టిప్పర్ల నుంచి బొగ్గు పెళ్లలు రోడ్డుపై పడకుండా పట్టాలను కప్పాల్సి ఉంటుంది. కానీ త్వరగా వెళ్లాలనే ఆత్రుతతో పట్టాలను కప్పక బొగ్గు పెళ్లలు రోడ్డు పై పడి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అంతేకాక బొగ్గు దుమ్ము ఎగిసిపడు తుండడంతో వెనక వచ్చే ద్విచక్ర వాహన దారులు ఇబ్బంది పడుతున్నారు. బొగ్గు రవాణా టెండర్లలో విధిగా పట్టాలు పూర్తిగా కప్పాలనే నిబంధన ఉన్నా డ్రైవర్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. అంతేకాక నల్లటి దుమ్ము లేస్తుండడంతో శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశముందని తెలిసి కూడా పట్టించుకోకపోవడం గమ నార్హం.కొందరు టిప్పర్ చోదకులు పరిమితిని మించి బొగ్గు లోడును తీసుకెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లారీల వేగాన్ని, అధికలోడ్ను నియంత్రించి, సామర్థ్యాన్ని పరిశీలించాల్సిన సంబంధిత అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకుండా మామూలుగా తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. భద్రాద్రి పవర్ ప్లాంట్కు బొగ్గు రవాణా చేసే లారీల డ్రైవర్లకు ఒక్కరికి కూడా లైసెన్స్ లేదని.. మద్యానికి అలవాటుపడి వాహనాలు తోలుతుంటే రవాణాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటే కొంతమేరైనా ప్రమాదాలను నివారించ వచ్చునని, ఆ దిశగా ఆ శాఖ అధికారులు ఇప్పటికైనా బొగ్గు లారీలపై చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నా రు.

## చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) పిబ్రవరీ 22**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొదటి విద్యాశాఖా మాత్యులు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది. ముందుగా స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,కొణతాల రామకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు జహీర్ భాయ్,కల్వకుంట్ల గోపాల్,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్,



## ఆరు జిల్లాల పార్టీ కార్యకర్తల సమావేశం మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరోప్రజా వీక్షణం పిబ్రవరి 22**

ఎన్సిపీ ఎన్ వై సి ఎండిపి మహకూటమి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఆరు జిల్లాల పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ప్రధానంగా డాక్టర్ మద్దిశెట్టి సామెల్ కి జాతీయ కమిటీలో స్థానం కల్పిస్తూ ఒరిస్సా స్టేట్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఇన్చార్జులుగా నియమించినందుకు తెలంగాణ ప్రజలు డాక్టర్ మద్దిశెట్టి సామెల్ కి ఘన సన్మానం ఏర్పాటు చేశారు అదే క్రమంలో తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ లో ఎన్సిపి పార్టీ బలోపేతమైన చోట్ల లో అజిత్ దాదా పవర్ విగ్రహావిష్కరణలు జరపాలని ధీరజ్ శర్మ నేతృత్వంలో రానున్న రోజుల్లో ఎన్సిపీ ఎన్ వై సి పార్టీలో మెరుగైన పాత్ర పోషించే విధంగా చూసుకోవాలని డాక్టర్ మద్దిశెట్టి సామెల్ పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైబాద్ జిల్లా ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనగాం జిల్లా రంగారెడ్డి జిల్లా ఆరు జిల్లాల నుంచి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాజుల పాటి ఐలయ్య పునకా రాందాస్ ఉంకే వెంకన్న కిన్నెర రామకృష్ణ సూర్య సీతారాములు ఈసం నాగలక్ష్మి బానోత్ జ్యోతి పుట్ట బంతి హరిబాబు ఈదుల రవి ధనసరి సారమ్మ ఓరుగంటి రమేష్ కుంజ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు






## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అణగదొక్కుతున్న కాంగ్రెస్ పార్టీ

**ప్రజా వీక్షణం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22**

సిరిసిల్ల లో బీజేపీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక అంబెడ్కర్ చౌరస్తా వద్ద నిరసన వారు మాట్లాడుతూ కామారెడ్డి ఏమ్మెల్యే ఇంటి పైకి దాడికి నిరసనగా సిరిసిల్ల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబెడ్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,కామారెడ్డి ఎమ్మెల్యే ను పరామర్శించడానికి రాష్ట్ర అధ్యక్షులు వెళ్తువుంటే వారిని కూడా గృహ నిర్భంధం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటారు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అనగదొక్కుతున్నారు ఇది ప్రజపాలన కాదు గద్దల పాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద బీజేపీ పార్టీ పోరాటం ఇలాగే కొనసాగుతది ప్రజల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోం ప్రజా సమస్య లపై బీజేపీ ఎల్లవేళలా కొట్లాడుతనే ఉంటుంది అని బీజేపీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ అన్నారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాత్,బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మెరుగు శ్రీనివాస్, నరసయ్య, కనకయ్య, చొప్పదండి శ్రీనివాస్, దేవరాజ్, వెంకటేష్, కోడం రవి, అంకారపు రాజు, తదితరులు పాల్గొన్నారు



## పరీక్షల వేళ విద్యార్థులు భయం వీడి ధైర్యంగా ముందడుగు వేయాలి.

### దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాష.



**ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న ఈ కీలక సమయంలో విద్యార్థులు ముందుగా గత రోజులలో నేర్చుకున్న పాఠాలను ప్రశాంతంగా రివిజన్ చేయాలి, కొత్త అంశాల కంటే పునశ్చరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. సరైన నిద్ర (కనీసం 78 గంటలు), తేలికపాటి ఆహారం, తగినంత నీరు తీసుకోవడం శారీరక–మానసిక ఆరోగ్యానికి అవసరం,పరీక్ష హాల్ టికెట్, అవసరమైన స్టేషనరీ ముందురోజే సిద్ధం చేసుకుని, పరీక్ష కేంద్రానికి కనీసం అరగంట ముందే చేరుకోవాలి.తల్లిదండ్రులు పిల్లలపై అధిక ఒత్తిడి గురి కాకుండా, ధైర్యం నింపే మాటలు చెప్పాలి. మార్కులు జీవితానికి అంతిమ గమ్యం కాదని గుర్తు చేయాలి. కొందరు విద్యార్థులు భయపడుతుంటే, ఉపాధ్యాయులు వారికి ఆత్మవిశ్వాసం కలిగించేలా మార్గనిర్దేశనం చేయాలని అన్నారు.పరీక్ష ఒక అవకాశమే కానీ అంతిమ నిర్ణయం కాదు. ప్రశాంతత, క్రమశిక్షణ, ధైర్యం ఇవే విజయానికి నిజమైన మంత్రాలు. అని గుర్తు చేయాలి మీరు అనుకున్న లక్ష్యం సాధించాలంటే భయాన్ని వదిలి లక్ష్యం వైపు దృష్టిస్తారించాలి అప్పుడే మీరు విజయం వైపు అడుగులు వేస్తారు అదే మీ విజయానికి నాంది అవుతుంది అని విద్యార్థులు గ్రహించాలని అన్నారు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాష శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి కాంగ్రెస్ శ్రేణుల అరాచకానికి నిదర్శనమని, కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్ల ప్రవర్తిస్తున్నారని , రాష్ట్రవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తల దాడులు దౌర్జన్యాలు , అరాచకాలు సర్వసాధారణ మైపోయాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి అన్నారు. కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు ను అక్రమంగా అరెస్టు చేయడాన్నీ ఖండిస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు. గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పాలనలో లా అండ్ ఆర్డర్ అదుపుతప్పిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖ అట్టి పెట్టుకొని శాంతి భద్రతలను పరిరక్షించలేని దారుణ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. శాంతి భద్రతలను పరిరక్షించలేని చేతకాని ప్రభుత్వం రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును అక్రమంగా అరెస్టు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల



రౌడీయిజం రాష్ట్రంలో పెరిగి పోయిందన్నారు. నిత్యం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల అరాచకాలు , దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దాడులు దౌర్జన్యాల సంస్కృతులను పెంచి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నరసింహ రాజు, కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
సోమవారం 23 ఫిబ్రవరి 2026 5 www.prajaveekshanam.in

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము పోతుగల్ గ్రామంలో ఆదివారం రైతు అనమేని ఆంజనేయులు(42) బలవన్మరణానికి పాల్పడ్డారు. కుటుంబ పెద్ద మరణంతో భార్య రజిత, కొడుకు చరణ్ (11), కూతురు సహస్ర(6) వికలాంగురాలు పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. కూతురి చికిత్స కోసం చేసిన అప్పులు, వ్యవసాయ అప్పులు కలిసి భారంగా మారడంతో బతుకు మీద విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డారని గ్రామస్తులు తెలిపారు.

# పూలే దంపతుల ఆశయ సాధనకై కృషి చేద్దాం.

## - మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే

ప్రజా వీక్షణం న్యూస్ ఆదిలాబాద్ :

సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే మరియు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేలు బహుజనుల బాగు కోసం అనేక పుస్తకాల ద్వారా మనకు సాహిత్యాన్ని అందజేశారని వాటిని చదివి బహుజన కులాలు ముందడుగు వేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంగం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే అన్నారు.ఆదివారం చంద్రపూర్ జిల్లా గడ్ చందూర్ లో జరిగిన మాలి సమాజ ప్రబోధన్ మేడావా - 2026 కార్యక్రమానికి అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన మహనీయుల ఆశయాలు సాధించాలంటే వారు రాసిన పుస్తకాలు చదివి వారి అడుగుజాడల్లో నడిచినప్పుడే అది సాధ్యపడుతుందని, దానికోసం మాలి కులస్తులంతా వారి వారి పిల్లల్ని బాగా చదివించి మహాత్మా పూలే రాసిన సార్వజనిక పుస్తకంలో సూచించిన విధంగా పెళ్లిళ్లు ఇతర కార్యక్రమాలు జరిపి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.25 సంవత్సరాల క్రితం పూలే దంపతుల చిత్రపటాలు కార్యక్రమంలో ఉంచడానికి రెండు ఫోటోలు కూడా లభించని తెలంగాణలో నేడు దాదాపు 250 ఫులే దంపతుల విగ్రహాలను నెలకోల్ప గలిగామని అదంతా సమాజ బంధువుల సహాయ సహకారాలు వారిలో చైతన్యం రావడం వల్లనే ఇది సాధ్యపడిందని కార్యకర్తలు ఎప్పుడూ కంకణబద్ధులై కృషి చేయాలని,నిరాశా నిస్ప్రహ లకు గురికాకుండా తమ లక్ష్య సాధన కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా నానాజీ అదే అధ్యక్షత వహించగా,కార్యక్రమ ప్రారంభకులుగా




రవి శేండే,ప్రముఖ వక్తగా పాండ్రకవడా కి చెందిన ప్రతిక్ష గురునులే,బహుజన మహనీయుల ఆలోచన విధానాలపై అద్భుతంగా ప్రసంగించి సబిక్కుల్లో చైతన్యాన్ని కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుండలిక్ వాడై (రాజుర) దినకర్ వాడగురే,విలాస్ కోట్రంగే,మహాదేవ్ సోనులే,పరశురాం బోరులే రవిదాస్ లోన్బలే,మధుబాహు శేండే,సుభాష్ లేన్గురే,నరేష్ గురునులే ప్రకాష్ మోహుర్లే లు ఉన్నారు.ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన నగర సేవకులు వార్డ్ కౌన్సిలర్స్ స్వప్నిల్ మోహుర్లే (రాజుర) చేతన్య గడ్ చందూర్ ఇందు బాయి నికోడే (రాజురా) సంగీత లేన్గురే గడ్చందూర్ లను ఘనంగా సన్మానించారు.

# లకడారం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా వీక్షణం న్యూస్ రామచంద్రాపురం

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు ఆదివారం లక్డారం గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు అత్యంత సహజమని అంతిమంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు అతి త్వరలోనే గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు నూతనంగా ఎన్నికైన ఇస్నాపూర్ మున్సిపల్ పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించారు పటాన్చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్ ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మోటె సుమలత మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ రాములు గౌడ్ మోటె కృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సాగునీరు, బస్సు సౌకర్యం కోసం ఎమ్మెల్యే హరీష్ రావుకు వినతి

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

గ్రామంలోని నక్కవాగుకు మల్లన్నసాగర్ నీటిని విడుదల చేసి, భూగర్భ జలాల నీటిమట్టం పెరగడానికి సహకరించాలని, సిద్దిపేట కామారెడ్డి వయా తెర్లుమద్ది మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆదివారం సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లమద్ది సర్పంచ్ బైతీ దుర్గమ్మ పంచాయతీ పాలకవర్గం, నాయకులు కలిసి, సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే హరీష్ రావును కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూనంగా స్పందించినట్లుగా సర్పంచ్ తనయుడు నవీన్ తెలిపారు.



# త్రిశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక ఉపనయనాలు..

ప్రజా వీక్షణం, మల్కాజిగిరి:

సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా త్రిశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆనంద్‌బాగ్‌లోని శంకర మఠం, కనకరాజు తోటలో సామూహిక ఉపనయనాల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది వటువులు శాస్త్రోక్తంగా ఉపనయనం చేయించుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సూర్య కుమారి మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వటువులకు సామూహికంగా ఉపనయనాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, వటువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవి కుమార్, రామ సాయి బాబా,గాయత్రి, శశికాంత, శైలజ,స్వర్ణలత, జ్యోతి, అన్నపూర్ణ,సీత, పూర్ణ, డా. తులసి వెంకట రమణా చార్యులు, ప్రసాద్ లు పాల్గొన్నారు.





# గంట శ్రీనివాస్ రెడ్డి మరణం తీరని లోటు

ప్రజా వీక్షణం ప్రతినిధి హన్మకొండ




ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ సంగం సభ్యులు రిటైర్డ్ హెచ్ ఎం గంట శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక మరణం ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ సంగం కి తీరని లోటని ప్రవాసి పేరెంట్స్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్య క్షులు నూకల అంజీవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నేతాని శ్రీనివాస్ రెడ్డి అన్నారు నిన్న రాత్రి అనారోగ్యం తో భాధపడుతూ శ్రీనివాస్ రెడ్డి మరణించగా వారి స్వగృహం లో పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారు మాట్లాడుతూ ప్రవాసి రెడ్డి పేరెంట్స్ సంఘం లో చురుకు అయిన సభ్యుడిగా అందరి ఆదరాభిమానాలు పొందారని కల్మషం లేని వ్యక్తిగా గుర్తింపు పొందిన వారి మరణం అందరిని షాక్ కి గురి చేసిందని అన్నారు వారి తో పాటు సంగ సభ్యులు పింగిలి వీరా రెడ్డి నూకల ఉషా రెడ్డి సంపత్ రెడ్డి కేశవ రెడ్డినేతని సులోచనా రెడ్డి గట్ల శ్రీనివాస్ రెడ్డి పాకాల శ్రీనివాస్ రెడ్డి కామిడి సతీష్ రెడ్డి లు నివాళులు అర్పించారు

# ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ డివిజన్ కళావతి నగర్ లో మాజీ కార్పొరేటర్ బట్ట పాల కృష్ణ ఆధ్వర్యంలో, కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్ నిర్వహణలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రజా వీక్షణం

ఈ సందర్భంగా హన్మాంతన్న మాట్లాడుతు ఆయన, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి వైద్య సేవలు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకొని, నిపుణులైన వైద్యుల నుండి సలహాలు పొందారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలని నిర్వాహకులను అభినందించారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





# రేణుక ఎల్లమ్మ దయ భక్తులందరిపై ఉండాలి

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రజా వీక్షణం

ఈరోజు 125 - గాజుల రామారం డివిజన్ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర మరియు కళ్యాణోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై స్వాతి.

ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

ఆదివారం అమరచింత మండల పరిధిలోని మస్తీపురం ఎక్స్ రోడ్డు దగ్గర ట్రాక్టర్ డ్రైవర్లు ఓనర్లకు, ప్రజలకు రోడ్డు భద్రతపై ఎస్సై స్వాతి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్లు చిన్నపిల్లలను ట్రాక్టర్ పై ఎక్కించుకోవద్దని అన్నారు. ట్రాక్టర్, ఆటో, ఇతరతార వాహనాలకు కు సంబంధించిన ఆర్ సి,పర్మిట్, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ ట్రాక్టర్, ఆటో, వాహనాలలో ఉంచుకోవాలని అన్నారు. డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించని వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. మైనర్లుకు వాహనాలు ఇయ్యవద్దని అన్నారు. డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధన పాటించడంతో ప్రమాదాలు నివారించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది

**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రజా వీక్షణం**


సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటట్ కే ఏం గౌరీష్ బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు ఈ చేరికలో గణేష్ నగర్ డివిజన్ పలు బస్తిలా అధ్యక్షులు చేరారు అనంతరం హన్మాంతన్న మాట్లాడుతు. ఈ చేరికతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ రామ్ తాళ్లూరి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు..

**ప్రజా వీక్షణం, కీసర ;**

మేడ్చల్ నియోజక వర్గం దమ్మాయిగూడ డివిజన్‌లో సంపత్ నాయక్ శివారెడ్డి ని పరిచయం చేపిస్తూ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తళ్ళూరి ఆధ్వర్యంలో స్థానిక యువ నాయకుడు బీరం సాంబ శివ రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు పార్టీ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామ్ తళ్ళూరి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావడం ఆనందకరమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులకు పార్టీ ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. బీరం సాంబ శివ రెడ్డి లాంటి యువ నాయకుల చేరికతో దమ్మాయిగూడ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆర్.కే సాగర్, సంపత్ నాయక్ , కత్తి సైదులు , ఉప్పల్ నియజకవర్గం సర్వేశ్వర్ రావు , సాయి కుమార్ , రమేష్ , వీరామహిళలు పద్మజ, అరుణా, లక్ష్మి తదితరులు పాల్గొని సాంబ శివ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి యువత, స్థానిక ప్రజలు, అభిమానులు హాజరై ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పారు.





# బ్రోకర్‌గా వ్యవహరించి మోసం చేసిన నిందితుడికి 14 రోజుల రిమాండ్..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 22ప్రజా వీక్షణం**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్రోకర్‌గా వ్యవహరిస్తూ భూమి విక్రయమని నమ్మించి రూ.17 లక్షలు తీసుకుని మోసం చేసిన నిందితుడిని అరెస్టు చేసి, 14 రోజుల రిమాండ్‌కు తరలించినట్లు కాగజ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే కాగజ్‌నగర్‌కు చెందిన కృష్ణ అనే వ్యక్తిని రామటెంకి ప్రకాష్ (తండ్రి: దుర్గయ్య, నివాసం: బోధన్‌పల్లి గ్రామం, కౌటాల మండలం), మాలిని గ్రామ పరిధిలో ఐదు ఎకరాల పట్టా భూమి తనకు ఉందని నమ్మించి, వాస్తవానికి భౌతికంగా లేని భూమిని ఉన్నట్టుగా చూపి మోసం, చేసాడు. భూమి విక్రయమని నమ్మించి ఫిర్యాదుదారుని నుంచి రూ.17 లక్షలు తీసుకున్న అనంతరం, ఫిర్యాదుదారు భూమిని చూపించమని అడిగినప్పుడు అట్టి భూమి లేనట్టు తేలడంతో పాటు, ఫిర్యాదుదారుని బెదిరింపులకు గురి చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు 14 రోజుల రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు.

# ధర్మ పరిరక్షణే లక్ష్యంగా 'అయ్యప్ప సేవార్థి ఐక్యవేదిక' కార్యవర్గం ఎన్నిక...

## ఆలయాల సమన్వయానికి ప్రణాళికలు - రాష్ట్ర అధ్యక్షులు వాకిటి భాస్కర్ రావు

**ప్రజా వీక్షణం, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలోని అయ్యప్ప స్వామి సేవా సమితులు, ఆలయ కార్యవర్గాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఆధ్యాత్మిక విప్లవానికి శ్రీకారం చుట్టారు. "తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక" రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఆధ్యాత్మిక ప్రముఖులు, సేవాతత్పరుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేశారు. ఐక్యవేదిక సలహాదారులు, వరిష్ఠ గురుస్వామి కొంపల్లి కృష్ణమూర్తి మార్గదర్శకత్వంలో నూతన కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్ర అధ్యక్షులుగా వాకిటి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శిగా దుర్గ మహంతి మోహన రావు, కోశాధికారిగా వి.వి.ఆర్.ఏ. ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా కటకం మల్లేశం స్వామి, ఏ. రాంచందర్ షా, తుమ్మల నాగేంద్రప్రసాద్, రుద్రగోని వెంకటేశం గౌడ్, సిరిమల్ల జయేంద్రలను నియమించారు. వీరితో కొంపల్లి కృష్ణమూర్తి గారు ప్రమాణ స్వీకారం చేయించారు.

క్షేత్రస్థాయిలో సేవా విస్తరణ..నూతన అధ్యక్షులు వాకిటి భాస్కర్ రావు మాట్లాడుతూ.. అయ్యప్ప దీక్షాధారుల సౌకర్యార్థం ప్రతి జిల్లాలోనూ అన్నదానాలు, వైద్య శిబిరాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. హిందూ ధర్మ పరిరక్షణతో పాటు, యువతలో ధార్మిక చింతన పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాల మధ్య పరస్పర సహకారం



పెంపొందించడమే తమ ప్రాధాన్యత అని వివరించారు. "స్వామియే శరణం అయ్యప్ప" మంత్రోచ్చారణల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం. సుబ్రమణ్యం, వై. శరణుదాస్, పి. సుదీర్ కుమార్, మల్క రమాదేవి, సి. ఫణి భూషణ్, కె. లక్ష్మీనారాయణ, సుధా రాణి, కె. నంద పాల్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.





# ఏ.ఎస్. రావు నగర్ మలబార్ గోల్డ్‌లో 'ఆర్టిస్ట్రీ' నగల ప్రదర్శన షురూ...


**ప్రజా వీక్షణం, కాప్రా ;**

నగల తయారీ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఏ.ఎస్. రావు నగర్ బ్రాంచ్‌లో 'ఆర్టిస్ట్రీ షో' పేరిట ప్రత్యేక ఆభరణాల ప్రదర్శనను ఘనంగా ప్రారంభించింది. ఫిబ్రవరి 22 నుండి ప్రారంభమైన ఈ వేడుకలో అపురూపమైన డిజైన్లు మరియు కళాత్మక నైపుణ్యంతో కూడిన వేల రకాల నగలను ప్రదర్శనకు ఉంచారు. ఈ ప్రదర్శనలో కస్టమర్ల కోసం విభిన్న శ్రేణి ఆభరణాలను ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా అన్‌కట్ డైమండ్స్‌తో కూడిన 'ఎరా', విలువైన రత్నాల కలెక్షన్ 'ప్రెసియా', మరియు పురాతన కళా సంపదను ప్రతిబింబించే 'ఎత్నిక్స్' హ్యాండ్‌క్రాఫ్టెడ్ జ్యువెలరీ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతి నగ వెనుక ఉన్న కళా నైపుణ్యాన్ని వివరించడానికి ప్రత్యేక నిపుణులు అందుబాటులో ఉన్నారు.

## కస్టమర్లకు మేకింగ్ ఛార్జీలపై బంపర్ ఆఫర్లు..

ఈ ఆర్టిస్ట్రీ ప్రదర్శన సందర్భంగా మలబార్ గోల్డ్ యాజమాన్యం కస్టమర్ల కోసం అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. డైమండ్ విలువపై భారీ డిస్కౌంట్‌తో పాటు, పాత బంగారాన్ని మార్పిడి చేసుకునే వారికి ఎలాంటి కటింగ్‌లు లేకుండా పూర్తి విలువను అందించే సరికొత్త పాలసీని అమలు చేస్తున్నారు.



# రాష్ట్రస్థాయి సీఎం కప్పు ఊషూ ఆటల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వేములకొండ అభిషేక్ గౌడ్.

**ప్రజా వీక్షణం /ఖమ్మం**

ఖమ్మం:–కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 20, 21 న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఊషు పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ సబ్ జూనియర్ కేటగిరీలో 48 కేజీల విభాగంలో (గోల్డ్ మెడల్) ప్రథమ బహుమతి మరియు 20వేల రూపాయలు నగదు బహుమతి కూడా సాధించడం జరిగింది. అభిషేక్ గౌడ్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఉషూ ఆటలో జాతీయ శిక్షకులు పి పరిపూర్ణాచారి దగ్గర శిక్షణ పొందుతూ ఉన్నాడు. అభిషేక్ గౌడ్ ఖమ్మం రోటరీ నగర్ లో ఖమ్మం పబ్లిక్ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నాడు అభిషేక్ గౌడ్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొందిగా పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ ,మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఖమ్మం జిల్లా డివైస్ ఓ అధికారి సునీల్ కుమార్, ఊషు క్రీడలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, గ్రామ పెద్దలు, అధికారులు అభినందనలు తెలియజేశారు.



# ప్రమాదంలో గాయపడిన సామ్రాట్ గుప్తాకు టిడబ్ల్యుజేఎఫ్ - 2843అండ

**ప్రజా వీక్షణం/ఖమ్మం**



ఖమ్మం:– రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీబీజేపి జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ గుప్తాను టిడబ్ల్యుజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్ లు పరామర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యూనియన్ నాయకులు స్పందించి ఖమ్మంలోని భవాని హాస్పిటల్‌కు తరలించి అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహింపజేశారు. వైద్యుల సూచన మేరకు ఆయన కుడి కాలుకు సాధారణ శస్త్రచికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగాచక్రవర్తి మరియు అరవై పల్లి నగేష్ వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకుని అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా నాయకులు వంగపుంగమ గౌడ్, కందరబోయిన నాగకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని సామ్రాట్ గుప్తాను ఆసుపత్రికి తరలించడంలో సహకరించారు. అనంతరం శస్త్రచికిత్స పూర్తయ్యాక ఆయననువైద్యుల సూచన మేరకు విశ్రాంతి కోసం తన నివాసానికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి మరియు కోశాధికారి అరవేపల్లి నగేష్ సామ్రాట్ గుప్త కు వైద్య సేవల సహకారం అందించిన జర్నలిస్టు మిత్రులను అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) కుటుంబం ఎప్పుడూ ఐక్యంగా ఉండాలని, ఇలాంటి ప్రమాదకర ఘటనలు జరిగినప్పుడు పరస్పర సహకారం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మరియు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

సోమవారం 23 ఫిబ్రవరి 2026

7

www.prajaveekshanam.in

# అర్హులైన జర్నలిస్టులకు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తాం

## మంత్రి పొంగులేటి

- యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు
- వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తాం
- రామ్ నారాయణ కు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి
- సమస్యలు పరిష్కరించాలని కోరిన టి యు డబ్ల్యూ జే
- ( ఐ జే యు) బృందం
- కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు కల్పించాలని విజ్ఞప్తి





ప్రజా వీక్షణం/ ఖమ్మం

ఖమ్మం:-జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్ సైట్, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటి కి టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ సారథ్యంలో ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50% కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీ లో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడానినీ తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని, దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల వారు కూడా తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ , ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగినాటి మాధవరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాలరావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నూతన, డి ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి

(ప్రజా వీక్షణం ) ఫిబ్రవరి 22,పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు, డి ఎస్పీ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకన్న బాబును శనివారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేసిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు.



# సీనియర్ హమాలి మేస్త్రీ సామకూరి శంకరయ్య మృతి బాధాకరం

- సామకూరి శంకరయ్య కు నివాళులు అర్పించిన సిపిఐ, ఏఐటీయూసీ

(ప్రజా వీక్షణం ) ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ హమాలి మేస్త్రి.....మండలంలో ఉన్న హమాలి కార్మికులకు ఉపాధి కల్పించి ఎంతోమందికి ఉపాధి కల్పించి మేస్త్రిలుగా తీర్చిదిద్దిన సామకూరి శంకరయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడం బాధాకరమని...సిపిఐ, ఏఐటీయూసీ నాయకులులి అన్నారు... ఆదివారం ఉదయం వారి నివాసానికి వెళ్లి సామకూరి శంకరయ్య మృతదేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సర్వకృష్ణ,దేవారపు దేవేంద్ర,దేవల్ల సంతత,వేపూరి వెంకన్న,కోడి వెంకన్న,మహిపతి, ఏఐటీయుసీ తులసి,ఆనంద రావు, ఆకుల అండయ, తోట మల్లయ్య, జంలాల రామము, గలతోచి సాంబశివరావుతదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కోలగని శ్రీనివాస్

- రూ.49 లక్షల అభివృద్ధి పనుల ఫైల్ పై తొలి సంతకం చేసిన మేయర్

- అభినందనలు తెలియజేసిన బిజెపి శ్రేణులు, నగరపాలక సంస్థ కమిషనర్ , కార్పొరేటర్లు, సిబ్బంది

కరీంనగర్ బ్యూరో ప్రజా వీక్షణం

కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ గా కొలగని శ్రీనివాస్ ఆదివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ , కార్పొరేటర్ లు , మున్సిపల్ సిబ్బంది మేయర్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్ కోలగని శ్రీనివాస్ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల కోసం రూ.49 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైల్ మీద మొదటి సంతకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని మాట్లాడుతూ తనకు మేయర్ గా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ , రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. బిజెపి పై నమ్మకంతో ప్రప్రథమంగా కరీంనగర్లో నగరపాలక సంస్థ బాధ్యతలను అప్పజెప్పిన పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో నగరపాలక సంస్థలోని 66 డివిజన్ల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు , పౌర సేవలు వేగవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థను ఆదర్శవంతంగా , మరింత సుందర నగరంగా తీర్చిదిద్దడానికి అందరికి సహకారంతో ముందు కొనసాగుతామని చెప్పారు.






# నూతన వధూవరులను ఆశీర్వదించిన చేతులు నాగేశ్వరావు

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) పిబ్రవరీ 22

ఖమ్మం నగరం 14వ డివిజన్ మధుర నగర్ పొదిలగిరి సత్యవతి కుమారుడు ప్రవీణ్ అనూష పెళ్లి వేడుకల్లో మామిల్లగూడెం ఉష హరిఫంక్షన్ హాల్ లో ఆదివారం మ్యారేజ్ జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతులు నాగేశ్వరరావు పొదిలభూపతి పొదిల బిక్షం బొల్లు సైదులు వాగదాన్ని రఘు తోట లింగయ్య తదితరులు ఆశీర్వదించారు



# ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదులాపురం నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మూడో వార్డు కౌన్సిలర్ లకు సన్మానం

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) పిబ్రవరీ 22

ఆదివారం ఉదయం సాయి గణేష్ నగర్ లోని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా లు కప్పి,బొకేలు అందచేసి.సన్మానించారు.ఈసందర్భంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను కలిసి సన్మానించామని, అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా వారిని కూడా ఈరోజు సన్మానించామని పేర్కొన్నారు.ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ ను కోరినట్లు తెలిపారు.

# వార్డుల్లో తిరగండి.. సమస్యలు తీర్చండి!

వారంలో ఐదు రోజులు.. రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే

ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం

కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం బ్యూరోప్రజా వీక్షణంపిబ్రవరి 22**

ఏదులాపురం : "ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత. అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# "చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?

"263 ఎకరాల భూదాహం.. నాడు నయీంతో కబ్జాలు, నేడు డిగ్రీ కాలేజీపై కన్ను.

నిలదీస్తే దాడులు.. ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు.. ఇదా ఇందిరమ్మ రాజ్యం?

"నాడు దొంగ సారా.. నేడు భూకబ్జాలు.

షబ్బీర్ అలీ చీకటి చరిత్రను ఎండగట్టిన బీజేపీ"

కామారెడ్డిలో ఎమ్మెల్యేపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

డిగ్రీ కాలేజీ భూములను కాపాడేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమన్న కాటిపల్లి రమణారెడ్డికి బీజేపీ అండ.

**ఖమ్మం, బ్యూరో ప్రజా వీక్షణం ఫిబ్రవరి 23.**

కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అది కబ్జాకోరులకు, మాఫియా ముఠాలకు రెడ్ కార్పెట్ వేసినట్లేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ గూండాలు సృష్టించిన బీభత్సాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూదాహాన్ని ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. అడుగడుగునా ఆయనను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైనట్లే" అని హెచ్చరించారు.

**చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?**

కామారెడ్డిలోని 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, సరస్వతీ శిశుమందిర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఆస్తులపై కాంగ్రెస్ రాబందుల కన్ను పడిందని వారు ఆరోపించారు. "ఆ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని బురదజల్లిన కాంగ్రెస్ నేతలకు మా బీజేపీ ఎమ్మెల్యే సింహంలా సవాల్ విసిరారు. 'అవినీతి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తా.. దమ్ముంటే శిశుమందిర్ వద్దకు డాక్యుమెంట్లతో చర్చకు రండి' అని రమణారెడ్డి పిలుపునిస్తే.. కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టింది. చర్చకు రాకుండా, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ గుండాను పంపి.. నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కారుతో వేగంగా గుద్ది చంపే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన మా బీజేపీ కార్యకర్తలు ఆ కారును అడ్డుకుని, ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక గూండా రాజ్యమా?" అని కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.తమ తప్పులను



కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని బీజేపీ మండిపడింది. రమణారెడ్డిని, అలాగే ఆయనకు అండగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. "ఇది కేవలం ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. మా ఎమ్మెల్యేను ముట్టుకుంటే రేపటి నుంచి గ్రామాల్లోకి కాంగ్రెస్ నేతలను ఎలా తిరగనిస్తామో చూస్తాం. మాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని రమణారెడ్డి చేసిన శంఖారావానికి రాష్ట్ర బీజేపీ మొత్తం అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.

**దొంగ కట్టెలు, దొంగ సారా వ్యాపారమే ఆయన పునాది.**

అసలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వారు ఈ సందర్భంగా వివరించారు. "దొంగ కట్టెలు, దొంగ సారా అమ్ముకుంటూ బతికిన వ్యక్తి షబ్బీర్ అలీ. ఇప్పటికీ ఆయనపై ఫారెస్ట్ ఆఫీసులో కేసులు ఉన్నాయి. తనను పైకి తెచ్చిన బట్టు పోచయ్య లాంటి పెద్ద మనుషులను మోసం చేసిన చరిత్ర ఆయనది. మున్సిపల్ పర్మిషన్ లేకుండా 5 అంతస్తుల భవనం కట్టిన ఈ పెద్దమనిషి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?" అని ఎద్దేవా చేశారు.నయీం గ్యాంగ్‌తో కబ్జాలు.. మున్సిపల్ పదవుల అమ్మకాలు.గతంలో కేఆర్ రాజారెడ్డి 100 ఎకరాల భూమిని గ్యాంగ్‌స్టర్ నయీంను అడ్డుపెట్టుకుని లాక్కున్నారు. మురళీధర్ రెడ్డి, కాశారాం లాంటి అమాయకుల భూములను గుంజుకున్నారు. ఆర్డీవోలను బెదిరించి 1500 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నిన్నటి దాకా రైతుల ఉసురుపోసుకునేలా మాస్టర్ ప్లాన్ స్కామ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డి దగ్గర కోటి రూపాయలు, కైలాష్ శ్రీనివాస్ దగ్గర 18 లక్షలు.. ఇలా మున్సిపల్ చైర్మన్ పదవులను అంగట్లో అమ్ముకున్న దళారి షబ్బీర్ అలీకి.. నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి లేదు," అని వారు ఉద్ఘాటించారు. ప్రజల ఆస్తులకు బీజేపీయే శ్రీరామరక్ష.కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ అరాచకాలపై రేగిన ఈ మహా సంగ్రామం రేపు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ప్రజా ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక వైపు ఎమ్మెల్యే రమణారెడ్డి, మరోవైపు భారతీయ జనతా పార్టీ అహర్నిశలు పోరాడుతుందని.. కాంగ్రెస్ కబ్జాకోరుల పతనం కామారెడ్డి గడ్డ మీదే ప్రారంభమైందని వారు సంచలన ప్రకటన చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు వక్కలంక సుబ్రమణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు అల్లిక అంజయ్య, రవి రాథోడ్, రవి గౌడ్, తాజ్మనోథ్ భద్రం, శాసనాల సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

- లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళి నివారించాలి...
- ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడాలి...- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

**(ప్రజా వీక్షణం ) ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి , లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళిని నివారించాలని, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని, సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రహదారిలో బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలు, ఇతర వాహనాలు విపరీతంగా రాకపోకలు సాగించడం వలన రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారైందని, దీంతో ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగి, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయాల పాలవుతున్నారని, దీనికి తోడు రోడ్డు డ్యామేజ్ అయిన దగ్గర బీటీ వేసి ప్యాచ్ వర్క్ చేయవలసి ఉండగా, రోడ్డు వెంబడి దుబ్బ, యాష్ ,కంకర పోయడం వలన వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ, ఆ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు పాయం.

# నూతన కల్యాణ మండపం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న గాదె

- ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సామాన్యులందరికి అందుబాటులో
- ప్రముఖ సంఘ సంస్కర్త గాదె మాధవ రెడ్డి

**(ప్రజా వీక్షణం ) ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు,స్వాతి హాస్పిటల్ అధినేత డాక్టర్. పిన్నింటి రాజశేఖర్ తమ్ముడు పిన్నింటి బాలాజీ – సత్యవతి ఎస్ వీ కే కన్వెన్షన్ కల్యాణ మండపం ప్రారంభోత్సవం లక్ష్మి నగరం లో జరిగింది...ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ నివాసి,భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకులు ,లయన్స్ గాదె మాధవరెడ్డి .. అనంతరం వారు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో సామాన్య ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా కల్యాణ మండపాన్ని నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు..ఈ కార్యక్రమంలో వారితో పాటు డాక్టర్ రాజశేఖర్, కమల, తాళ్లపూడి రాము, జక్కం ప్రసాద్, రామలింగేశ్వరరావు, ఓంకారం ఫ్రూట్స్ రత్నం, కంటా కృష్ణ, నరసింహ చారీ, విమల్ వాచ్ భరత్, మిత్రులు, లయన్స్ క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.



# ఓణిల అలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, విప్ రేగా కాంతారావు

**(ప్రజా వీక్షణం ) ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ కి చెందిన మడిపల్లి వెంకటేశ్వర్లుబిరమాదేవి దంపతుల కుమార్తె వైష్ణవి పుష్పలంకరణ వేడుకకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు & పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు చుంచు రామ్మూర్తి, మడిపల్లి రమేష్, కొమ్ము రాంబాబు, మురికిపూడి అశోక్, మడిపల్లి వెంకటేశ్వర్లు, రమణయ్య, శెట్టిపల్లి శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే పాయం ను కలిసిన సర్పంచ్ తెల్లం నాగమణి, ఆలయ అర్చకులు

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం

**(ప్రజా వీక్షణం ) ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం,సంద్రల బోదు గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం నాగమణి ఉపసర్పంచ్ కొండ్రు విజయకుమారి అలాగే పార్టీ సీనియర్ నాయకులు అయినటువంటి కారం రామారావు కొండ్రు రామారావు తెల్లం వీరభద్రం అలాగే పార్టీ కమిటీ చైర్మన్ కోండ్రు నాగేశ్వరావు సభ్యులు కుంజా వెంకటమ్మ ఊకె నాగరాజు తెల్లం నాగరాజుబండ్ల సిరిగుట్ట దేవస్థానం ప్రధాన అర్చకులు తెల్లం నాగరాజు మన శాసనసభ్యులు అయినా శ్రీ పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సంక్షేమ పథకాలు అభివృద్ధిలో భాగంగా మన గ్రామ పంచాయతీకి వాటర్ ట్యాంక్, సిసి రోడ్ల నిర్మాణం, కరెంటు స్తంభాల ఏర్పాటు, మరియు అదనపు ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు దిశగా శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవల శ్రీ పాయం వెంకటేశ్వర్లు మన గ్రామ పంచాయతీని దత్తత తీసుకోవడం మీ అందరికీ కూడా తెలిసిన విషయమే.



# ఆర్థిక సాయం అందజేత

**ప్రజా వీక్షణం రామన్నపేట మండలం ఫిబ్రవరి 22**


యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి పార్వతమ్మ ఇటీవల చౌటుప్పల్ లో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయంను గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాశం సతీష్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. వీరి వెంట కనుతాల రాజశేఖర్ రెడ్డి, పర్నే నవీన్ రెడ్డి ఉన్నారు.




# సాయి నిత్విక్ ఎంగేజ్ మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న దూసరి సింగారపు కొల్లి

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) పిబ్రవరీ 22**

ఆదివారం ఖమ్మం జి ఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్లో రాఘవపురం గ్రామానికి చెందిన కొల్లి సీతయ్య కుమారుడు సాయినిత్విక్ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల నాయకులు సింగారపు సత్యనారాయణ కొల్లి రవి



# తాటిపాముల తండాలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే బిలిసాంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికిన మహిళలు

**ప్రజా వీక్షణం వనపర్తి జిల్లా ప్రతినిధి**

శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ అనుసంధాన తండాలో భాగ్యమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం హాజరయ్యారు ఈ సందర్భంగా మొట్టమొదటిసారిగా తమ తండాకు వచ్చిన ఎమ్మెల్యే కి తండావాసులు డప్పు వాయిద్యాల మధ్యన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం భాగ్యమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాకు సొంత ఇల్లు లేదని, అడవి ప్రాంతంలో ఉండే మా ఇంట్లోకి పాములు తేళ్లు వస్తున్నాయని ఇల్లు మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో పదేపదే మాకు ఇల్లు ఇప్పించండి అని మొరపెట్టుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని 5 లక్షల రూపాయలు రావడంతో తాము నూతన గృహాన్ని నిర్మించుకొని నేడు గృహప్రవేశం చేసుకుంటున్నామని భాగ్యమ్మ తెలిపింది నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరవుతూ ఆ ఇంటి పెద్ద కొడుకుల దంపతులకు నూతన వస్త్రాలు అందిస్తున్న వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే గ్రామసులతో మాట్లాడారు ఈ సందర్భంగా వారు తండా అభివృద్ధికి కావలసిన పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సంవత్సరం లోపల మీ తండాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీరంగపురం మండల నాయకులు, తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# టీ జి ఇ హైట్స్ సముదాయంలో భాగస్వామ్యం కావాలి - ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం బ్యూరో ప్రజా వీక్షణం**

ఖమ్మం పోలేపల్లి లోని టీ జి ఇ హైట్స్ లో ఉద్యోగులు సమావేశం టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ తరపున నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టిజిఈజేఏసీ సెక్రెటరీ జనరల్ హాజరయ్యారు. ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీ జి ఇ హైట్స్ వర్క్ పురోగతిని సమీక్షించారు పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని మార్చి 15వ తారీకు వరకు నాలుగు టవర్స్ లోని సెల్లార్ లో పార్కింగ్ పనులు పూర్తి అవుతాయని మరియు నాలుగు టవర్స్ కి పెయింటింగ్ రిపేర్ వర్కులు పూర్తి అవుతున్నాయని ఇంటర్నల్ రోడ్స్ వర్క్ నడుస్తుందని , ఇప్పటివరకు ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి బ్యాంకు లోన్ శాంక్షన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రొసీజర్ ను కంప్లీట్ చేస్తున్నామని దీనికి సహకరించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన బ్యాంక్ మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగుల గేటెడ్ కమ్యూనిటీలో భాగస్వామ్యం కావాలని కోరారు. మార్చ్ 15వ తారీఖున జరిగే ఉద్యోగ సమ్మేళనాన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సకల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరీ శ్రీనివాసరావు ని ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు శ్రీకాంత్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెడ్ ఎస్ జైపాల్, టీజీవో మాజీ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, ఎస్బిఐ కవరాజు నగర్ బ్రాంచ్ మేనేజర్ కట్టుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ టి బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం గోపి, మాధవరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, హాస్టల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు రుక్మారావు, నెల్లూరు నాగేశ్వరరావు, విజయ, టీఎన్జీవో జిల్లా నాయకులు కోణార్, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, టీజీవో కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్, సతీష్ వేణు మనోహర్ రావు, టీజీవో కొత్తగూడెం జిల్లా బాధ్యులు మహేష్, దస్రు, రవి కిరణ్, గుంటుపల్లి వేణుగోపాల్ రావు, దేవేందర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, మరియు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు గెజిటెడ్ అధికారులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# పెద్ద తూప్రా తండాలో ఇందిరమ్మ గృహప్రవేశానికి విచ్చేసిన ప్రకాష్ గౌడ్

## మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక ఆధ్వర్యంలో కార్యక్రమం

**శంషాబాద్. ఫిబ్రవరి 22. ప్రజా వీక్షణం.**

ఇల్లు లేని పేద ప్రజలందరికీ సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. పెద్ద తూప్రా తండా గ్రామపంచాయతీ పరిధిలో గృహ నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఆదివారం నిర్వహించారు. లబ్ధిదారుడు కేతావత్ శోభ- శీను దంపతులకు ఇందిరమ్మ పథకం కింద మంజూరి అయిన ఇంటి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొడిగంటి చంద్రరెడ్డి హాజరయ్యారు. ప్రకాష్ గౌడ్ నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసిన అనంతరం లబ్ధిదారులైన శోభ శ్రీనివాస్ నాయక్






లకు నూతన వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సాత్విక నాయక్. పాండు నాయక్. ముడవత్ ఈర్య. నానావత్ లక్ష్మణ్ . పంచాయతీ సభ్యులు కేతావత్ సాలి గణేష్ నాయక్. వర్త్య శైలజ రామ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# 5,116,రూ, విరాళం అందించిన ఎస్సై సుగుణకర్

**దండేపల్లి పిబ్రవరి-22(ప్రజా వీక్షణం )**

దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సూర్యనారాయణ మూర్తి దేవాలయశీ నిర్మాణం కొరకు ఆదివారం 5,116=00 రూపాయలు విరాళం సమర్పించిన మండలం లోని నెల్కి వెంకటాపూర్ గ్రామనివాసులు నెల్కి సుగుణాకర్(ఎసై ) శ్రీమతి కళ్యాణి కుటుంబ సభ్యులు వారికి వారి కుటుంబానికి సూర్య భగవానుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు దీవించారు



# నూతన మేయర్ బాధ్యతలు స్వీకారణ

**దండేపల్లి పిబ్రవరి-22(ప్రజా వీక్షణం )**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా శ్రీ ధర్ని మధుకర్ మరియు డిప్యూటీ మేయర్ గా సల్ల రమ్య-మహేష్ పదవీ బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ నగరాభివృద్ధికి కట్టుబడి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన మేయర్ డిప్యూటీ మేయర్ అడుగులు వేయాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు, కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



# డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కొమురం భీం ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 22 ఫిబ్రవరి (ప్రజా వీక్షణం )**

వికారాబాద్ జిల్లా, అనంతగిరిలో జరుగుతున్న "సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణ శిబిరం రెండవ రోజు కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు.ఈ శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరై, పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం,నాయకత్వ వికాసం వంటి అంశాలపై మార్గదర్శనం చేశారు.పార్టీని గ్రామ స్థాయి నుండి మరింత బలపర్చడం, కార్యకర్తలతో సమన్వయం పెంపొందించడం, రాబోయే ఎన్నికల కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, శిక్షణలో పొందిన సూచనలను జిల్లాలో అమలు చేసి, పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# క్యూ సెట్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించిన చైర్పర్సన్ దేవర సమతారెడ్డి, వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, శైలజా ఆగిరెడ్డి

**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రజా వీక్షణం ఫిబ్రవరి 22**





చేవెళ్ల యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పట్టనకేంద్రంలో ఆలూరు గ్రామానికి చెందిన జె. శ్రీధర్ ఏర్పాటు చేసిన "క్యూ సెట్ " కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ అకాడమీని 15వ వార్డు కౌన్సిలర్ శైలజా ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, ప్రొప్రైటర్ శ్రీధర్ లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి ఆదివారం ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డిజిటల్ యుగంలో కంప్యూటర్ వాడకం సర్వసాధారణం అయిపోయిందని, కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని విద్యార్థులు, నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణ విధిగా తీసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. వేసవికాలంలో దాదాపు అన్నిపాఠశాలలు, కళాశాలలు హాలిడేస్ ప్రకటిస్తాయనే విషయం మనందరికీ తెలిసిందేనని, చేవెళ్ల పట్టణ కేంద్రంలో వ్యవసాయం మార్కెట్ ఎదురుగ చంద్రారెడ్డి నగర్ కాలనిలో ఏర్పాటు చేసిన ""క్యూ సెట్ ""ఇన్స్టిట్యూట్ లో విద్యార్థులు, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, ఈ క్యూ సెట్ ఇన్స్టిట్యూట్లో చేరి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని స్కిల్స్ ను పెంపొందించుకోవాలని అన్నారు. ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, జే.శ్రీధర్, డైరెక్టర్లు జి. శ్రీనివాస్, కే. శేషుకుమార్ లు మాట్లాడుతూ.. చేవెళ్ల పట్టణంలోని క్యూ సెట్ కంప్యూటర్ అకాడమీలో.. అతి తక్కువ ఫీజుతో ఎం ఎస్ ఆఫీస్, డి. సి. ఏ.,సి. లాంగ్వేజ్,ఫోటో షాప్, టాలీ, డి. టి. పి. వంటి డిజిటల్ మార్కెటింగ్ కోర్సులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని నిర్వాహకులు శ్రీధర్ తెలిపారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువతి, యువకులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రాంచ్ వచ్చేసి చేవెళ్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా చంద్రారెడ్డి నగర్ కాలనీలో క్యూ సెట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 9:00 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇన్స్టిట్యూట్ ఓపెన్ చేసి ఉంటుందని,కంప్యూటర్ శిక్షణనే కాకుండా కెరీర్ గైడెన్స్ నుకూడా అదనంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంతో పాటు పట్టణ ప్రాంత నిరుపేద విద్యార్థులు యువతి యువకులు నిరుద్యోగులు కంప్యూటర్ పై నాలెడ్జ్ లేకపోవడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు. మీ మీ క్వాలిఫికేషన్ ను బట్టి కోర్సులను నిర్ణయించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, కోర్సును నేర్చుకునేందుకు కనీసం రెండు నెలల నుంచి మూడు నెలల సమయం తప్పక పడుతుందని, శిక్షణ సమయంలో సమయపాలన పాటిస్తూ.. కంప్యూటర్ శిక్షణకు సహకరించడం ద్వారా నాణ్యమైన కంప్యూటర్ స్కిల్స్ నేర్పించేందుకు ఆస్కారం ఉంటుందని, క్యూ సెట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు శ్రీధర్, శ్రీనివాస్, శేషుకుమార్, ఆలూరు మాజీ ఉపసర్పంచ్ కసిరి వెంకటేష్, తదితరులుపాల్గొన్నారు.

# హిందూ ముస్లిం భాయి భాయి మనమందరం ఒకటే అంటూ

## ముస్లిం గురుకుల పాఠశాల ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన యువ నాయకుడు బోడెపుడి రాజా

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) పిబ్రవరీ 22**



ఖమ్మం నగరంలోని బాలుర గురుకుల పాఠశాలలో 250 మంది మైనార్టీ పిల్లలు చదువుతున్నారు.. తనవంతుగా ఆదివారం ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేశారు ఇఫ్తార్ తర్వాత మైనార్టీ సోదరులతో కలిసి నమాజ్ చదివారు.బిజెపి చేస్తున్న మత విద్వేషాలను, రెచ్చగొడుతున్న తీరును బోడెపుడి రాజా తిప్పి కొట్టారు తెలంగాణలో బిజెపికి స్థానం లేదని తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు ఇలాంటి మతవిద్వేషాల రెచ్చగొట్టే పార్టీలను దగ్గర తీసుకోరని హితువు పలికారు....

ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ యువ నాయకులు అజీమ్, జావీద్,ఆధ్వర్యంలో జరిగింది సోహెల్, ఆమన్,జహీర్, బాబు,వంశీ, శంషుద్దీన్, గౌస్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# పలు దేవాలయాలను దర్శించుకున్న నూతన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట: ఫిబ్రవరి 22, ప్రజా వీక్షణం**

కర్నూలు జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఉన్న దేవాలయాలను నూతన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) దర్శించుకున్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ మొహమ్మద్ ముంతాజ్ అలీ , కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి విష్ణు, కొలుగూరి సురేష్, మంద రాధ, దురపాటి చందన, చింతల శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజా నాయకులు, భక్తులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, శాంతి సమృద్ధి కోసం ప్రార్ధనలు చేశారు. ప్రజల ఆశీర్వాదాలతో బాధ్యతలు స్వీకరించిన తరువాత పట్టణంలో ఉన్న దేవాలయాలను దర్శించుకోవడం ఆనందంగా ఉందని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గీతమందిర్ ఆలయ కమిటీ



సభ్యులు.స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

# భారత విద్యా ప్రదాత మౌలానా ఆజాద్

**జమ్మికుంట: ఫిబ్రవరి 22, ప్రజా వీక్షణం**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఈరోజు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మొహమ్మద్ దౌలత్ పాషా ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అతి చిన్న వయసులో బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో స్వాతంత్ర ఉద్యమాన్ని ఉధృతపరిచి నాడు స్వాతంత్ర తర్వాత భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా నెహ్రూ క్యాబినెట్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశం ఈరోజు ఇంత అభివృద్ధిలో ఉందంటే నాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వేసిన బీజమే అని గర్వంగా చెప్పుకోవచ్చు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, చీూఖ× కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్, స్టార్ రఫీ, అయ్యుబ్, పాషా, సల్లు బాబా, ఆశ్రఫ్, హాజీ, రషీద్, జావీద్, అహ్మద్, ఫాకురుద్దీన్, గఫ్ఫార్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు

**కమలాపూర్: ఫిబ్రవరి 22, ప్రజా వీక్షణం**

ఈరోజు హుజూరాబాద్ నియోజకవర్గం, కమలాపూర్ మండలం, కొత్తపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమానికి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ హాజరై, గృహప్రవేశం చేసుకుంటున్నా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను శాలువాతో సత్కరించి అభినందించనైనది. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని, తర్వాత పది సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ పేదలకు ఒక ఇల్లు కూడా కట్టించలేదని, నేడు మళ్లీ మన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని తెలుపుతూ, ఈ పేదల కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి, మన నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబుకి రుణపడి ఉండాలని కోరినారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



కమలాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజా వీక్షణం రుద్రంగి**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కళను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ఆనంద బాష్పలతో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ జడ్పిటిసి



# హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజా వీక్షణం రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న అనంతరం స్థానిక హనుమాన్ టెంపుల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.హనుమాన్ దీక్షలు ప్రారంభం అయిన సందర్భంగా అంజన్న మాల ధరించిన స్వాములతో కలిసి అంజన్న స్వామిని దర్శించుకొని ప్రజలందరూ సంతోసంగా ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, కొమిరె శంకర్,పాల్గొన్నారు...



# ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

**జమ్మికుంట: ఫిబ్రవరి 22, ప్రజా వీక్షణం**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలను చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల నుండి స్థానిక వ్యక్తి సహాయంతో వేరే జిల్లాల నుండి కోయ పూజారులను, ముస్లిం గురువులను, తీసుకొచ్చి వారం రోజుల నుండి తవ్వకాలను స్థానిక మహబూబ్ అలీ పట్టా భూమిలో అక్రమంగా గుప్త నిధుల కోసం శనివారం రోజున అర్ధరాత్రి తవ్వుతుండగా ఏమో శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికంగా ఉండే ప్రజలు వచ్చేసరికి ఆ భూమిలో మంటలు పెట్టినట్టు వ్యక్తులు గమనించి వారి దగ్గరికి వెళ్లి ప్రశ్నించగా స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో తవ్వకాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి ఘటనలో ఈ ప్రాంతంలో ఏనాడు జరగలేదు. గుప్త నిధుల కోసం వచ్చిన పూజాలను చూసి వారు చేసిన పూజలను చూసి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న మాజీ ప్రజాప్రతినిధిపై వేరే జిల్లా నుండి ఇక్కడికి వచ్చి తవ్వకాలు చేపట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
SPORTS/ BUSINESS
సోమవారం 23 ఫిబ్రవరి 2026
www.prajaveekshanam.in

# ఆసియాకప్ విజేత యువభారత్.. ఫైనల్లో బంగ్లాపై ఘన విజయం




**బ్యాంకాక్ :**

ఏసీసీ మహిళల ఆసియాకప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో యువ భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో రాధాయాదవ్ నేతృత్వంలోని టీమ్ఇండియా 46 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలుత తేజల్ హసన్‌బీస్(51 నాటౌట్) అజేయ అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ రాధాయాదవ్(36) రాణించడంతో భారత్ 20 ఓవర్లలో 134/7 స్కోరు చేసింది. బంగ్లా బౌలింగ్ ధాటికి ఒక దశలో 44 పరుగులకే నందిని కశ్యప్(8), దినేశ్ వృందా(19), మిన్నుమణి(0), అనుశ్కశర్మ(8) వికెట్లు కోల్పోయిన జట్టును తేజల్ ఆదుకుంది.రాధాయాదవ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పడేసింది. వీరిద్దరు బంగ్లా బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ సాధికారిక ఇన్నింగ్స్ ఆడారు. ఐదో వికెట్‌కు 69 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఫహిమా ఖాతూన్(4/25) నాలుగు వికెట్లు పడగొట్టింది. స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన బంగ్లా 19.1 ఓవర్లలో 88 పరుగులకు కుప్పకూలింది. ప్రేమ రావత్(3/12), తనూజ కన్వర్(2/11), సోనియా(2/21) బంగ్లా పతనంలో కీలకమయ్యారు. కెప్టెన్ షమీమా సుల్తానా(20) టాప్ స్కోరర్‌గా నిలువగా, మిగతావారు స్వల్ప స్కోర్లకు పరిమితమయ్యారు. తేజల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

# భారత్ ఓటమి

**హోబర్ట్ :**

ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత హాకీ జట్టు వరుస ఓటముల ప్రస్థానం కొనసాగుతున్నది. ఆదివారం ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన పోరులో ఆస్ట్రేలియా 5-4తో(పెనాల్టీ షూటౌట్) భారత్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్ల స్కోర్లు 2-2తో సమయ్యాయి. గత మ్యాచ్‌లతో పోల్చుకుంటే ఆసీస్‌తో పోరులో టీమ్ఇండియా మెరుగైన పోరాట పటిమ కనబరిచింది.భారత్ తరఫున అమిత్ రోహిదాస్(15ని), జుగ్‌రాజ్‌సింగ్(43ని) చెరో గోల్ చేయగా, జోయల్ రింటాల(47ని, 56ని) ఆసీస్‌కు డబుల్ గోల్స్ అందించాడు. అయితే విజేతను నిర్ణయించేందుకు అనివార్యమైన పెనాల్టీ షూటౌట్‌లో భారత్‌పై ఆసీస్‌దే పైచేయి అయ్యింది. ఈ మ్యాచ్‌కు ముందు ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో టీమ్ఇండియా వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో పరాజయం పాలైంది.



## వరల్డ్‌కప్ ట్రోఫీతో గూగుల్ సీఈవో.. క్రికెట్ పాఠాలు నేర్చుకున్నారిలా..!

పొట్టి ప్రపంచకప్ ఫీవర్ ప్రపంచమంతా పట్టుకుంది. నాకౌట్ మ్యాచ్‌ల వేళ.. అభిమానులే కాదు పలురంగాల దిగ్గజాలు సైతం క్రికెట్‌కు సలామ్ అంటున్నారు. ఈ జాబితాలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సైతం చేరిపోయారు. అహ్మదాబాద్‌లో భారత్, దక్షిణాఫ్రికా సూపర్ 8 మ్యాచ్ సందర్భంగా ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ తో కలిసి ప్రపంచకప్‌ను మైదానంలోని తీసుకువచ్చారు.పదో సీజన్ టీ20 ప్రపంచకప్ టోర్నీకి మాజీ ఆటగాళ్లు.. సాంకేతిక నిపుణులు కొత్త కళ తీసుకొస్తున్నారు. భారత పర్యటనలో ఉన్న గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తనకు ఆటపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందర్‌కు భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ క్రికెట్ పాఠాలు నేర్పారు.



# ఇంగ్లండ్ సూపర్ షో.. శ్రీలంకపై ఘన విజయం
## జాక్స్, ఆర్చర్ విజృంభణ




పల్లెకిలె : టీ20 ప్రపంచకప్ ప్రస్థానంలో శ్రీలంకపై ఇంగ్లండ్ సంపూర్ణ ఆధిపత్యం కొనసాగుతున్నది. మెగాటోర్నీలో తమ విజయాల రికార్డును 6-1కి పెంచుకుంటూ ఇంగ్లండ్ టీమ్ సెమీస్ దిశగా అడుగులు వేస్తున్నది. ఆదివారం సూపర్-8 తొలి పోరులో ఇంగ్లండ్ 51 పరుగుల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 147 పరుగుల లక్ష్యఛేదనలో లంక 16.4 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలింది. విల్‌జాక్స్(3/22), రషీద్(2/13), ఆర్చర్(2/20) ధాటికి లంక బ్యాటర్లు ఘోరంగా కుదేలయ్యారు. పిచ్ పరిస్థితులను తమ అనుకూలంగా మలుచుకుంటూ ఇంగ్లండ్ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టారు. స్వల్ప ఛేదనలో లంక బ్యాటర్ల ఘోరంగా తడబడ్డారు. సూపర్ ఫామ్‌మీదున్న ఫతుమ్ నిస్సనక(9)ను ఔట్ చేసి ఆర్చర్ ఆదిలోనే లంకను కోలుకోలేని దెబ్బకొట్టాడు. ఇదే దూకుడులో జాక్స్‌ను ప్రవేశపెట్టిన కెప్టెన్ బ్రూక్ మెరుగైన ఫలితం రాబట్టాడు.ఒకే ఓవర్‌లో పవన్ రత్ననాయకె(0), కమిల్ మిశారె(6)ను ఔట్ చేసి జాక్స్..ఇంగ్లండ్‌కు డబుల్ ధమాకా అందించాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి లంక 34 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. దశున్ శనక(30) కెప్టెన్ ఇన్నింగ్స్ జట్టును గెలుపు తీరాలకు చేర్చలేకపోయింది. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లు ఔట్ కావడంతో శనక ఒంటరిపోరాటం లంక లాభం చేకూర్చలేదు. అంతకుముందు ఓపెనర్ ఫిల్ సాల్ట్(40 బంతుల్లో 62, 6ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 146/9 స్కోరు చేసింది. ఫామ్‌లేమితో సతమతమవుతున్న సాల్ట్ ఈ మ్యాచ్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిచాడు. దునిత్ వెల్లలాగె(3/26), తీక్షణ(2/21), మధుశనక(2/25) ధాటికి ఇంగ్లండ్ మిడిలార్డర్ ఘోరంగా తడబడింది. బట్లర్(7), బెతెల్(3), బాంటన్(6), బ్రూక్(14), కరన్(11) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. జాక్స్(21) ఒక్కడే అంతోఇంతో బ్యాటు ఝులిపించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలిపించిన జాక్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

# బుమ్రా డబుల్ స్ట్రోక్.. పవర్ ప్లేలోనే ఆ ముగ్గురూ ఔట్..!




సూపర్ 8 తొలి పోరులో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా(2-7) రెచ్చిపోతున్నాడు. తన తొలి ఓవర్లోనే క్వింటన్ డికాక్(6)ను బౌల్డ్ చేసిన బుమ్రా.. డేంజరస్ రియాన్ రికెల్టన్(7)ను ఔట్ చేసిన సఫారీలను కష్టాల్లో పడేశాడు. అర్ష్‌దీప్ సింగ్ ఓవర్లో ఎడెన్ మర్క్‌రమ్(4) సర్కిల్‌లోనే హార్దిక్ పాండ్యాకు దొరికిపోయాడు. అంతే.. 20కే మూడు కీలక వికెట్లు పడ్డాయి. ప్రస్తుతం డేవిడ్ మిల్లర్ (18 నాటౌట్), డెవాల్డ్ బ్రెవిస్(4 నాటౌట్)లు ఆడుతున్నారు.అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న సూపర్ 8 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను భారత బౌలర్లు వణికిస్తున్నారు. పవర్ ప్లే కింగ్ బుమ్రా(2-7) తొలి ఓవర్లోనే క్వింటన్ డికాక్(6)ను బౌల్డ్ చేసి షాకివ్వగా.. ఫామ్‌లో ఉన్న ఎడెన్ మర్క్‌రమ్(4)ను అర్ష్‌దీప్ సింగ్ బబోల్తా కొట్టించాడు.

# టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా.. సంజూకు నో ఛాన్స్..!



గ్రూప్ ఏలో టాపర్స్ మధ్య బిగ్ ఫైట్‌కు వేళైంది. అజేయంగా నాకౌట్‌కు దూసుకెళ్లిన భారత్, దక్షిణాఫ్రికాలు సూపర్ 8 తొలిపోరులో ఢీకొంటున్నాయి. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన సఫారీ కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. నాలుగు మార్పులతో ప్రొటీస్ జట్టు ఆడుతుండగా.. ఏ మార్పులు లేకుండా టీమిండియా బరిలోకి దిగుతోంది.గత సీజన్ ఫైనలిస్టులు భారత్, దక్షిణాఫ్రికా బిగ్ ఫైట్‌కు సిద్ధమయ్యాయి. లీగ్ దశను అజేయంగా ముగించిన ఇరుజట్లు నాకౌట్ పంచ్ విసిరేందుకు అహ్మదాబాద్‌లో ఢీకొంటున్నాయి. పొట్టి ప్రపంచకప్‌లో ఏడుసార్లు తలపడిగా 5-2 రికార్డు టీమిండియా ఆధిపత్యాన్ని చాటుతోంది.





# భళా అమ్మాయిలు.. ఆసియా కప్ కొల్లగొట్టిన టీమిండియా..!

అంతర్జాతీయ క్రికెట్‌లో భారత అమ్మాయిలు వరుసగా ట్రోఫీలు పట్టేస్తున్నారు. నిరుడు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిడియా తొలిసారి వన్డే వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా అవతరించగా.. రాధా యాదవ్ బృందం మహిళల ఆసియా కప్ రైజింగ్స్ స్టార్స్‌లో విజేతగా నిలిచింది. సెమీఫైనల్లో శ్రీలంకను చిత్తు చేసిన టీమిండియా ఆదివారం జరిగిన ఫైనల్లో బంగ్లాదేశ్‌పై పంజా విసిరింది. ఓపెనర్లు విఫలమైనా తేజల్ హసబ్నిస్(51 నాటౌట్) అర్ధ శతకంతో.. రాధా యాదవ్(38) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరవగా.. ప్రేమా రావత్(3-12) ధాటికి బంగ్లా కుప్పకూలింది. 46 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించిన భారత్ టైటిల్ కొల్లగొట్టింది.సెమీఫైనల్లో భారీ విజయంతో శ్రీలంకను ఇంటికి పంపిన భారత ఏ జట్టు ఫైనల్లోనూ చెలరేగింది. అజేయంగా టైటిల్ పోరుకు దూసుకొచ్చిన బంగ్లాదేశ్‌ను ఆల్‌రౌండ్ షోతో దెబ్బతీసింది. శుభారంభం దక్కకపోయినా తేజల్ హసబ్నిస్(51 నాటౌట్) హాఫ్ సెంచరీతో చెలరేగగా.. రాధా యాదవ్(38) కీలక ఇన్నింగ్స్ ఆడింది. ఐదో వికెట్‌కు వీరు 69 రన్స్ జోడించి పరువు కాపాడారు. 135 పరుగుల ఛేదనలో బంగ్లాదేశ్‌ను భారత బౌలర్లు వణికించారు.

# పవన్ కల్యాణ్ నా కళ్ల ముందే కోట్ల రూపాయలు వదులుకున్నారు : హరీష్ శంకర్



హరీష్ శంకర్ , పవన్ కల్యాణ్ కాంబోలో వస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ . పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగాడ రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఘాబత్తీ రాట ఖర్ఘుుం సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను ఆదివారం మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్‌లో నిర్వహించారు.ఈవెంట్‌లో హరీష్ శంకర్ మాట్లాడుతూ.. డబ్బుకు ఏ మాత్రం లొంగని వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నాడు. గబ్బర్ సింగ్ హిట్ తర్వాత చాలా మంది నిర్మాతలు తమను సినిమా చేయమని, కొన్ని కార్పొరేట్ సంస్థలు వచ్చి యాడ్స్ చేయమని అడిగారు. 2012లోనే పాన్ ఇండియా అనే టర్మ్ లేదు. షారుక్‌ఖాన్ ప్రకటనలు చేస్తే ఎంత తీసుకుంటారో పవన్ కల్యాణ్‌కు కూడా అంత మొత్తాన్ని ఆఫర్ చేశారు. కానీ కొన్ని ఉత్పత్తులు ఆరోగ్యం కాదని, మరికొన్ని చిన్నపిల్లలకు మంచిది కాదని వద్దనుకున్నారు. పవన్ కల్యాణ్ నా కళ్ల ముందే కోట్ల రూపాయలు వదులుకున్నారు.హీరో పాత్రను పరిచయం చేసే పాటంటే, ఎవరు ఎలాంటి పదాలు రాసినా అందరి హీరోలకు సరిపోతాయి. కానీ ఘాబత్తీ రాట ఖర్ఘుుం పాటలోని ప్రతీ పదం కేవలం పవన్ కల్యాణ్‌ను దృష్టిలో పెట్టుకునే చంద్రబోస్ రాశారు. సాంగ్‌ను మొత్తం 8 గంటల్లో పూర్తి చేశామని చెప్పుకొచ్చాడు హరీష్ శంకర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.




# నేను మెడ ముట్టుకుంటే తొడగొట్టినట్టే.. షేక్ చేస్తున్న పవన్ కల్యాణ్

హరీష్ శంకర్ డైరెక్షన్‌లో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ . శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగాడ రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఘాబత్తీ రాట ఖర్ఘుుం సాంగ్ ప్రోమో విడుదల చేయగా నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. ఘాబత్తీ రాట ఖర్ఘుుం సాంగ్ నేను మెడ ముట్టుకుంటే తొడగొట్టినట్టే.. జుట్టు ఎగురుతుంటే ఇక ధడ ధడ పిడుగులు పడినట్టేనంటూ పవన్ కల్యాణ్ స్టైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగుతూ అభిమానులు ఆశించే ఎలిమెంట్స్‌తో ఉండబోతుందని విజువల్స్ చెబుతున్నాయి.ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన ఈ పాటను డీఎస్పీ కంపోజిషన్‌లో పీ అభిషేక్ అండ్ డీఎస్పీ టీం పాడింది. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా నెట్టింటిని షేక్ చేస్తోంది. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్ నుంచిఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు పవన్ కల్యాణ్. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.



# నిరాశపర్చిన రాజాసాబ్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ప్రభాస్ మరో ఛాన్స్.. !

గ్లోబర్ స్టార్ యాక్టర్ ప్రభాస్ రీసెంట్‌గా రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. టాలీవుడ్ టాప్ లీడింగ్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిరాశనే మిగిల్చిందని చెప్పాలి.ఇదిలా ఉంటే ప్రభాస్ మరోసారి ఇదే బ్యానర్‌లో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఫెయిల్యూర్ తర్వాత ప్రభాస్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌ను కలిసి మరో సినిమా చేస్తానని హామీనిచ్చాడట. బాక్సాఫీస్ ఫలితాలతో సంబంధం లేకుండా ప్రభాస్ తీసుకున్న ఈ నిర్ణయం మరోసారి తన గొప్ప మనసును చాటుతోంది. ప్రభాస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రీయూనియన్ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందట.మరి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో..? ప్రభాస్ స్టార్‌డమ్‌కు తగ్గకుండా ఎలివేట్ చేసేలా ఈ కొత్త ప్రాజెక్టు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎప్పుడెప్పుడు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఉంటుందా..? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ప్రభాస్ ఖాతాలో ప్రస్తుతం సలార్ 2తోపాటు ఫౌజీ, స్పిరిట్ సినిమాలున్నాయి.



# విడుదల తేదీని ప్రకటించిన సమంత 'మా ఇంటి బంగారం'

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని వేసవి కానుకగా మే 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీర్ఘ విరామం తర్వాత సమంత తెలుగు వెండితెరపై కనిపిస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో ఆమె ఒక మధ్యతరగతి ఇల్లాలి పాత్రలో కనిపిస్తూనే, ఆకట్టుకునే యాక్షన్ సీక్వెన్స్‌లలో నటించడం విశేషం. గతంలో 'ఓ బేబీ' వంటి సూపర్ హిట్ అందించిన దర్శకురాలు నందిని రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, సమంత తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై దీనిని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరు కథ అందించగా, సంతోష్ నారాయణన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. సినిమాలో గుల్షన్ దేవయ్య, దిగంత్, గౌతమి, శ్రీముఖి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సమంత తన సోషల్ మీడియా వేదికగా "యాక్షన్ ప్యాక్డ్ గోల్డెన్ హంట్ ఈ వేసవికి థియేటర్లలో కలుద్దాం" అంటూ కొత్త పోస్టర్‌ను పంచుకోవడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది. వేసవి సెలవులను టార్గెట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా సమంత కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్'... పెళ్లిని అధికారికంగా ప్రకటించిన విజయ్ దేవరకొండ, రష్మిక

అభిమానులు సృష్టించిన 'విరోష్' అనే పేరును పెళ్లికి ఖరారు చేసిన వైనం

ఈ పేరును అభిమానులకు అంకితమిస్తున్నట్టు సోషల్ మీడియాలో వెల్లడి

తమ బంధానికి అభిమానులే అర్థం ఇచ్చారంటూ భావోద్వేగ పోస్ట్

ఫిబ్రవరి 26న పెళ్లి, మార్చి 4న రిసెప్షన్ అంటూ ప్రచారంలో ఉన్న వెడ్డింగ్ కార్డ్



టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తమ పెళ్లి కబురును అధికారికంగా ప్రకటించారు. ఎంతో కాలంగా వీరిద్దరి వివాహంపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, తమ పెళ్లి వేడుకకు 'ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్' అని పేరు పెట్టినట్టు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ పేరును తమ అభిమానుల గౌరవార్థం పెట్టినట్టు చెప్పి వారికి ప్రత్యేకమైన గౌరవాన్ని ఇచ్చారు.తమ వివాహానికి ఈ పేరు పెట్టడం వెనుక ఉన్న కారణాన్ని ఈ జంట వివరించింది. 'విరోష్' అనే పేరును ఏ వెడ్డింగ్ ప్లానర్లు, కుటుంబ సభ్యులు సూచించలేదని, ఎన్నో ఏళ్ల క్రితం తమ అభిమానులు ప్రేమతో సృష్టించినదేనని తెలిపారు. తాము ఎలాంటి ప్రణాళికలు వేసుకోకముందే, అభిమానులు తమ బంధానికి ఓ అర్థం ఇచ్చారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఓ ఉద్వేగభరితమైన నోట్‌ను పంచుకున్నారు. "మా ప్రియమైన వారికి, మేము ఎలాంటి ప్రణాళికలు వేసుకోకముందే, మా కోసం మేము ఏదీ ఎంచుకోకముందే.. మీరు అప్పటికే ఓ అభిప్రాయానికి వచ్చేశారు. ఎంతో ప్రేమతో, మీరు మాకు ఒక పేరు ఇచ్చారు. మమ్మల్ని 'విరోష్' అని పిలిచారు. కాబట్టి ఈ రోజు నిండు మనసుతో, మా ఈ కలయికకు మీ గౌరవార్థం 'ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్' అని పేరు పెడుతున్నాం. మమ్మల్ని ఇంతగా ప్రేమించినందుకు ధన్యవాదాలు. మీరు ఎప్పటికీ మాలో భాగమే!" అని రాసుకొచ్చారు.ఇదిలా ఉండగా, ఇటీవలే విజయ్, రష్మికల పెళ్లి పత్రిక అంటూ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com